APTEL/26/A2020.

# ఆంధ్ర జననాడు

ANDHRA JANANADU TELUGU DAILY

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు
ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా,
మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి
అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు
సంప్రదించండి
89195 17176

VOLUME :01 ISSUE:02 EDITION : ANTHAPURAM PAGES :8 RS:01 19 MAY 2026

సంపుటి :01 సంచిక : 02 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజిలు : 08, వెల. 1రూ/ మంగళవారం-19 - మే - 2026

## ఇండియన్ రైల్వేస్ బుల్లెట్ ట్రైన్...



రైల్వే మంత్రిత్వ శాఖ సోమవారం దేశంలో మొదటి ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ చిత్రాన్ని ఆవిష్కరించింది.

ఈ చిత్రం ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ మార్గంలో నడవనుంది.

అమరావతి : దేశంలో హై-స్పీడ్ రైల్ కనెక్టివిటీ పెంచడం, ఆధునిక రవాణా సదుపాయాలు తీసుకురావడం లక్ష్యంగా ఈ చిత్రాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రాంగణంలో ప్రదర్శనకు ఉంచారు. ఇండియన్ రైల్వేస్ ప్రకటన ప్రకారం ఈ చిత్రం గేట్ నంబర్ 4 వద్ద ఏర్పాటు చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో వింత వాతావరణం



ఒకవైపు ఈదురు గాలులతో వర్షాలు..

మరోవైపు నిప్పుల కొలిమి.. ఆ జిల్లాలకు 'రెడ్ అలర్ట్'!

తెలంగాణలో వింత వాతావరణం: ఒకవైపు ఈదురు గాలులతో వర్షాలు..

మరోవైపు నిప్పుల కొలిమి.. ఆ జిల్లాలకు 'రెడ్ అలర్ట్'!

తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.

హైదరాబాద్:రాష్ట్రంలో ఒకే సమయంలో అటు వర్షాలు, ఇటు తీవ్రమైన వడగాలులు వీచే వింత పరిస్థితులు నెలకొన్నాయి. ద్రోణి, ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు, ఎల్లుండి (మూడు రోజుల పాటు) ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మిగతా..2లో

### కేరళంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వానికి
## పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు



- కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం
- కేబినెట్ లో కొలువుతీరిన పలువురు మంత్రులు
- నూతన నాయకత్వంలో రాష్ట్రం సరికొత్త అభివృద్ధిని సాధించాలన్న పవన్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేరళ నూతన ప్రభుత్వానికి

### నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులు పూర్తికావాలి'
## రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

- పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష
- నిర్దేశిత గడువుకు ప్రాజెక్టులు పూర్తికావాలని సీఎం దిశానిర్దేశం
- వాటర్ మేనేజ్‌మెంట్‌లో ప్రజల భాగస్వామ్యానికి చర్యలు చేపట్టాలన్న సీఎం చంద్రబాబు



అమరావతి : పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇటీవల విడుదల చేసిన ఇరిగేషన్ క్యాలెండర్ కు అనుగుణంగా నిర్దేశిత గడువుకు ప్రాజెక్టులు పూర్తి కావాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వాటర్ మేనేజ్మెంట్ లో సాగునీటి సంఘాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో మిగతా..2లో

### గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల పనులు
## వేగవంతం చేయాలి



- గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల పనులు వేగవంతం చేయాలని ఏపీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంలో సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

### నీట్ పేపర్ లీక్ పై పార్లమెంటరీ
## కమిటీ కీలక నిర్ణయం

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని నిర్ణయం




ఢిల్లి : నీట్ యూజీ 2026 పేపర్ లీక్ పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు చర్చల కోసం చీూా ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ చేసింది. నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ, ఈనెల 21న కమిటీ ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీక్, చీూా సంస్కరణలపై మే 21న విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత అధికారుల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నట్లు రాజ్యసభ ఒక ప్రకటన విడుదల చేసింది.

### నీట్ యూజీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు పురోగతిపై సమీక్ష

చీూా సంస్కరణలపై కె. రాధాకృష్ణన్ కమిటీ నివేదిక అమలును సమీక్షించడం, అలాగే నీట్ యూజీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు పురోగతిని తెలుసుకోవడం ఈ సమావేశ అజెండాలో ఉన్నాయి. మిగతా..2లో

### వార్ థీమ్‌తో ట్రంప్ ఫోటోలు..
### ఏఐ పిక్స్‌తో నిండిన ట్రుత్ సోషల్



- ఇరాన్‌పై వార్‌ను మళ్లీ మొదలుపెట్టే ఉద్దేశం ఉన్న రీతిలో ఆ పిక్స్ ఉన్నాయి.
- ఇరానీ యుద్ధ విమానాలను టార్గెట్ చేసే అమెరికా యుద్ధ నౌక వీడియోను కూడా ఆయన రిలీజ్ చేశారు.

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రుత్ సోషల్ అకౌంట్‌లో రకరకాల పోస్టులతో కేక పుట్టిస్తున్నారు. ఆయన పోస్టులను గమనిస్తుంటే, మళ్లీ పశ్చిమాసియాలో మిగతా..2లో

### నార్వే ప్రధానితో మోడీ భేటీ..
## ఇరు దేశాల సంబంధాలపై చర్చ

- ప్రధాని మోడీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా నార్వేలో పర్యటిస్తున్నారు.
- రెండు రోజుల పర్యటనలో భాగంగా నార్వే ప్రధాని స్టోరేతో మోడీ సమావేశం అయ్యారు.
- రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.
- అంతకముందు ఓస్లోలో ప్రధాని మోడీకి నార్వే ప్రధాని ఘన స్వాగతం పలికారు.



ఢిల్లి : మోడీ మాట్లాడుతూ.. "ఈ రోజు నార్వే ఇండో-పసిఫిక్ మహాసముద్రాల చొరవలో చేరడం మాకు చాలా సంతోషంగా ఉంది. రెండు ప్రధాన సముద్ర దేశాలుగా.. సముద్ర ఆర్థిక వ్యవస్థ, సముద్ర భద్రత, సామర్థ్య నిర్మాణం వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడానికి మేము కలిసి పనిచేస్తాం. ఈ రోజు మేము త్రికోణాకార అభివృద్ధి సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. ఏ సమస్యకైనా సైనిక ఘర్షణ పరిష్కారం చూపలేదనే విషయంలో మేమంతా ఏకతాటిపై ఉన్నాం. మిగతా..2లో

### కేబీఆర్ పార్క్ పరిధిలోని
## చెట్లను కొట్టేయొద్దు



- హైదరాబాద్ కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ
- కేబీఆర్ పార్క్ పరిధిలోని పర్యావరణ సున్నిత ప్రాంతంలో చెట్లను కొట్టేయవద్దని ఆదేశాలు
- విచారణను జులై 27కి వాయిదా వేసిన ధర్మాసనం

## ఎన్నికల టీమ్‌కు కసరత్తు!

- త్వరలో రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, విస్తరణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ముందు లేదా కాస్త వెనుక జరిగే అవకాశం
- ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో తెలంగాణపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి రాష్ట్ర నాయకత్వానికి గట్టి సంకేతాలు
- ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవుల భర్తీతో పాటు పనితీరు బాగాలేని వారికి ఉద్వాసన?
- పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పనితీరుపైనా బేరీజు పరిశీలనలో మహేశ్ కుమార్ గౌడ్, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఆది శ్రీనివాస్, బాలునాయక్‌ల పేర్లు



హైదరాబాద్: ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణలో త మ ప్రభుత్వం, పార్టీపై దృష్టి సారించినట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వచ్చే నెల జూన్ 7 నాటికి సగం పదవీకాలం పూ ర్తికానుండడంతో వచ్చే ఎన్నికలలో తిరిగి అధికారం దక్కించుకునేందుకు ప్రభుత్వం, పార్టీలో చేర్పులు, మార్పులు చేసి ఎన్నికల టీమ్‌ను ఏర్పాటు చేసే శగా అధిష్టానం, ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర నాయకత్వం ఏకాభిప్రాయంతో ఉన్నట్టు ఈ వర్గాల సమాచారం. పై గా త్వరలో ఎంపిటిసి, జడిపిటిసి, జిల్లా పరిషత్ ఎన్నికలను కూడా ఎదుర్కొవాల్సి ఉండటంతో ఆ లోగా మంత్రిమండలిలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవు ల భర్తీతో పాటు పనితీరు బాగా లేని ఒకరిద్దరికి ఉద్వాసన పలికి సామాజిక సమీకరణల కు విఘాతం కలుగకుండా మంత్రివర్గ పునర్ వ్యవస్థీరకరణ చేసే దిశగా కూడా అధిష్టానం యోచిస్తోన్నట్టు సమాచారం. ఇప్పటి కే ఈ అంశంపై అధిష్టాన పెద్దలు ముఖ్యమంత్రి, రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మ హేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో చ ర్చించినట్టు తెలిసిం. అయితే ప్రభుత్వం, పార్టీలో చేయబోయే మార్పులు చేర్పులు రాష్ట్ర అవతరణకు (జూ న్ 2) ముందా? తర్వాతా? అనే అంశపై ఇంకా స్పష్టత రాలేదని ఈ వర్గాల సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వచ్చే నెల జూన్ 7 నాటికి సగం పదవీకాలం (రెండున్నర ఏళ్లు) పూర్తికానుండడంతో ప్రభుత్వ, పార్టీ పనితీరుపై అధిష్టానం ఒక అంచనాకు వచ్చినట్టు చెబుతున్నారు. మిగతా..2లో

### తెలంగాణ ఈ-గవర్నెన్స్‌పై ప్రశంసలు..
## ప్రజలకు సులభ సేవలపై కేంద్రం దృష్టి




- తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానంపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది.
- తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ విషయంపై మాట్లాడారు.

హైదరాబాద్, మే 18 : తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానంపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ విషయంపై మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## కేరళంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వానికి
# పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వీడీ సతీశన్‌కు, అలాగే ఆయనతో పాటు మంత్రివర్గంలో కొలువుదీరిన మంత్రులందరికీ అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కేరళంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పారదర్శకమైన, ప్రగతిశీలమైన సుపరిపాలనను అందిస్తూ కేరళంను మరింత అభ్యుదయ పథంలోకి తీసుకెళ్లాలని కోరారు. 'దేవుని సొంత దేశం'గా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి గడించిన కేరళం రాష్ట్రం, ఈ నూతన నాయకత్వంలో సరికొత్త అభివృద్ధిని, అపార సుసంపన్నతను సాధించాలంటూ పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేబీఆర్ పార్క్ పరిధిలోని చెట్లను కొట్టేయొద్దు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ పరిధిలోని పర్యావరణ సున్నిత ప్రాంతంలో చెట్లను కొట్టేయవద్దని, 25 నుంచి 30 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోంది : ఈ పనుల కోసం కేబీఆర్ పార్క్ పరిధిలో సుమారు 1,300 చెట్లు నరికేస్తున్నారని సుప్రీంకోర్టులో పిటిషనర్ల తరఫు న్యాయవాది వివేక్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రణాళిక ఏమైనా ఉందా? చెట్లు తొలగించకుండా నిర్మించవచ్చా? అని ధర్మాసనం ప్రశ్నించడంతో అలాంటిదేమీ లేదని వివేక్ రెడ్డి కోర్టుకు తెలియజేశారు. వాస్తవానికి ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోందని తెలిపారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లు నరుకుతున్నారని వివరించారు. పర్యావరణ సున్నిత ప్రాంతంలో చెట్లు నరకొద్దని అభివృద్ధి బోర్డు చెప్పిందని అన్నారు. విచారణ జులై 27కి వాయిదా : వాదనల అనంతరం ప్రతివాదులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రతివాదులుగా పీసీసీఎఫ్, మరో ఇద్దరు వ్యక్తులను పిటిషనర్ చేర్చారు. తెలంగాణ ప్రభుత్వం తరపున స్టాండింగ్ కౌన్సిల్‌కు నోటీసు అందించాలని పిటిషనర్ న్యాయవాదిని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఆదేశించింది. కేసు తదుపరి విచారణను జులై 27కి వాయిదా వేసింది.

## నార్వే ప్రధానితో మోడీ భేటీ..
# ఇరు దేశాల సంబంధాలపై చర్చ

అది ఉక్రెయిన్‌కు సంబంధించినదైనా లేదా పశ్చిమాసియాకు సంబంధించినదైనా.. ఘర్షణలను త్వరితగతిన నిలిపివేసి, శాంతిని పునరుద్ధరించడమే లక్ష్యంగా సాగే ప్రతి ప్రయత్నానికి మేము మద్దతు ఇస్తాము..ఇస్తూనే ఉంటాము." అని మోడీ తెలిపారు. "ఈ రోజు మేము భారతదేశం-నార్వే మధ్య సంబంధానికి 'హరిత వ్యూహాత్మక భాగస్వామ్యం' రూపాన్ని ఇస్తున్నాం. స్వచ్ఛ ఇంధనం నుంచి వాతావరణ స్థితిస్థాపకత వరకు.. నీలి ఆర్థిక వ్యవస్థ నుంచి హరిత నౌకా రవాణా వరకు ప్రతి రంగాన్ని విస్తరించిన ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం, భారతదేశ పరిమాణం, వేగం, ప్రతిభను నార్వే సాంకేతికత, మూలధనంతో కలపడం ద్వారా రూపుదిద్దుకుంటోంది. భారతదేశపు ఆర్కిటిక్ పరిశోధనా కేంద్రమైన 'హిమాద్రి' కార్యకలాపాలను సులభతరం చేసినందుకు మేము నార్వేకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఇస్రో, నార్వేజియన్ అంతరిక్ష సంస్థ మధ్య ఈ రోజు సంతకం అవుతున్న అవగాహన ఒప్పందం. అంతరిక్ష రంగంలో మా సహకారానికి ఒక కొత్త కోణాన్ని జోడిస్తుంది.." అని పేర్కొన్నారు.

# ఇండియన్ రైల్వేస్ బుల్లెట్ ట్రైన్...

ఇది దేశంలో ఆధునిక సాంకేతికతతో వేగవంతమైన రైలు ప్రయాణం తీసుకురావాలనే పెద్ద ప్రణాళికకు సంకేతంగా కనిపిస్తోంది. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్‌ను 2027 ఆగస్టు 15న ప్రారంభించాలనే ప్రణాళిక ఉంది. ఇది ప్రారంభమైన తర్వాత ముంబై, అహ్మదాబాద్ మధ్య ప్రయాణ సమయం దాదాపు రెండు గంటలకు తగ్గిపోతుందని అంచనా. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2017 సెప్టెంబర్‌లో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. దాదాపు పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఈ హై-స్పీడ్ రైలు కలలు నిజమవుతున్నాయి. 508 కిలోమీటర్ల పొడవైన ముంబై-అహ్మదాబాద్ కారిడార్ రూపంలో ఇది ముందుకు సాగుతోంది. 1.98 లక్షల కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న ఈ మార్గం ఎనిమిది హై-స్పీడ్ రైల్ ప్రాజెక్టులలో మొదటిది. ప్రభుత్వం మొత్తం 4000 కిలోమీటర్ల పొడవు ఉన్న మరో ఏడు మార్గాలు నిర్మించాలనే లక్ష్యంతో ఉంది. వీటి ఖర్చు సుమారు 16 లక్షల కోట్ల రూపాయలు. భారతీయ రైల్వే మస్కట్‌గా ఉన్న జంతువు ఏది? రోజూ రైలు ఎక్కేవారికి కూడా తెలియని సీక్రెట్ ఈ ప్రాజెక్ట్‌లో జపాన్ ప్రధాన భాగస్వామిగా ఉంది. జైకా సంస్థ నుంచి రుణాలు, జపాన్ నిపుణులు భారత ఇంజినీర్లకు శిక్షణ ఇస్తున్నారు. మొదటి ఒప్పందం ప్రకారం జపాన్ ప్రసిద్ధ షింకాన్సెన్ రైళ్లు అందించాల్సి ఉంది. అయితే కొన్ని అనిశ్చితుల మధ్య భారత్ ఇప్పటికే తన సొంత బుల్లెట్ ట్రైన్‌లను బెంగళూరులోని బిఇఎంఎల్ ప్లాంట్‌లో తయారు చేయడం ప్రారంభించింది. సూరత్‌లోని కిమ్ ప్రాంతంలో ట్రాక్ స్లాబ్ తయారీ కేంద్రం ఉంది. 2023 సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు ఇక్కడ 36,000 స్లాబ్లు తయారయ్యాయి. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ కొన్ని ఆలస్యాల తర్వాత 2029 నాటికి పూర్తిగా ప్రారంభమవుతుందని అంచనా. మొదటి దశలో సూరత్ నుంచి బిలిమోరా వరకు 48 కిలోమీటర్ల భాగాన్ని 2027 ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక ఉంది.

### బంగారు నగలపై ఈ నెంబర్స్‌కి అర్థమేంటీ? అసలు మోసం జరిగేదంతా ఇక్కడే

ఈ ప్రాజెక్ట్ భారత రవాణా రంగంలో వేగం, సాంకేతికత, ఆధునికతను కొత్త స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఈ కథనం చూపించే ముఖ్య సందేశం ఏమిటంటే, పెద్ద కలలు నెమ్మదిగా అయినా సరే క్రమంగా రూపం దాలుస్తాయి. ఆధునిక సాంకేతికత, పట్టుదల కలిసి ఉంటే భవిష్యత్తు ప్రయాణం పూర్తిగా మారిపోతుంది.

# తెలంగాణలో వింత వాతావరణం

మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొన్నారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. రాజధాని హైదరాబాద్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాబోయే మూడు రోజులు వానలు పడే సూచనలు ఉన్నాయి. వర్షాల ప్రభావం ఇలా ఉంటే.. ఎల్లుండి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత మరింత రికార్డు స్థాయిలో పెరగనుందని అధికారులు హెచ్చరించారు. భానుడి భగభగలకు తోడు వడగాలులు తీవ్రం కానుండటంతో పలు జిల్లాలకు వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. వడగాలుల తీవ్రత: ఇవాళ, రేపు కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎండలు మరియు వడగాలుల తీవ్రత దృష్ట్యా ప్రజలు మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ శాఖ సూచించింది.

## తెలంగాణ ఈ-గవర్నెన్స్‌పై ప్రశంసలు..
# ప్రజలకు సులభ సేవలపై కేంద్రం దృష్టి

ఎనర్జీ, రెవెన్యూ వంటి కీలక శాఖల్లో ఆన్‌లైన్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు అభిప్రాయపడ్డారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ (సోమవారం) సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా అందించేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు సీఎస్ రామకృష్ణారావు వెల్లడించారు. ఈ డ్యాష్‌బోర్డుల ద్వారా పౌరసేవల్లో పారదర్శకత పెరిగిందని, ఫిర్యాదుల పరిష్కారం కూడా వేగవంతమైందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించడంలో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలపై అదనపు ఆర్థిక భారం లేకుండా ఈ-గవర్నెన్స్ వ్యవస్థలో మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేసి ప్రతి పౌరుడికి డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేసే దిశగా చర్యలు: టీవీ సోమనాథన్

ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు 'సింపుల్ ఈ-గవర్నెన్స్' విధానాన్ని బలోపేతం చేయాలని కేంద్ర కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ ఆయా రాష్ట్రాలకు సూచించారు. డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తమిళనాడు అమలు చేస్తున్న 'ంఅఎజూశ్రీవస్త్రశీజ' మోడల్‌ను అధ్యయనం చేసి, ఆయా రాష్ట్రాల్లో అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ ఇండియా లక్ష్యాల సాధనలో రాష్ట్రాల పాత్ర కీలకమని టీవీ సోమనాథన్ పేర్కొన్నారు.

# డీఏ విలీనం ఒక ఆర్థిక వ్యూహం?

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ ఆశయాలను అమలు చేస్తూ, పగలు రేయి శ్రమిస్తున్న ఉద్యోగులు ఈ పరిపాలనా యంత్రాంగానికి వెన్నెముక వంటివారు. ఉద్యోగుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలను కేవలం ఆర్థిక భారంగా చూడటం అంటే, అది ఒక వర్గానికి చేసే అన్యాయం మాత్రమే కాదు, మొత్తం పరిపాలనా వ్యవస్థనే నిర్వీర్యం చేయడమే అవుతుంది. ప్రస్తుతం తెలంగాణలో చర్చనీయాంశంగా మారిన 2వ పీఆర్సీ , డీఏ (ణూ) విలీన ప్రక్రియపై శాస్త్రీయ విశ్లేషణ అవసరం.

# నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులు పూర్తికావాలి' - రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

మొదటి పేజి తరువాయి



తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి. సస్యశ్యామలంగా రాయలసీమ : హంద్రీ-నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ్తుంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు. పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు : అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. ఇలా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు ఊపందుకున్నాయి,

# గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి

అమరావతి, మే 18 : గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల పనులు వేగవంతం చేయాలని ఏపీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంలో సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, పిషింగ్ హార్బర్ల పురోగతిపై మంత్రి ఈరోజు (సోమవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని తెలిపారు.

### మూలపేట పునరావాస కల్పనపై చర్చ..

పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంలో ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే, పరిష్కరిస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనులు మరింత వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. మూలపేట పోర్టుకు సంబంధించి ప్రధానంగా ఉప్పు భూముల సమస్య, రోడ్డు, రైల్వే, ఆర్ అండ్ ఆర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సమస్యలు పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. మూలపేట గ్రామానికి పునరావాస కల్పనను వేగవంతం చేయడం ద్వారా డ్రెడ్జింగ్‌ను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, ఈ ఏడాది ఆఖరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

### డ్రెడ్జింగ్ పనులు మరింత వేగవంతం చేయాలి..

మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సంబంధించి బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్ పనులు మరింత వేగవంతం చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. మచిలీపట్నం పోర్టుకు రైల్వే అనుసంధానం, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను చేపట్టిన క్రమంలో వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు



సహకరించాలని కోరారు. రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టులో డ్రెడ్జింగ్, పునరావాసం వంటి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని మార్గనిర్దేశం చేశారు. మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులతో పాటు, ఫేజ్1 ఫిషింగ్ హార్బర్ల పనులు కూడా సకాలంలో పూర్తి చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.

# నీట్ పేపర్ లీక్ పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఇంకా విద్యారంగంపై కృత్రిమ మేధస్సు ప్రభావం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే వ్యూహాలపై కూడా ఈ కమిటీ చర్చించనుంది. ఈ చర్చల కోసం ఆంథ్రోపిక్ ఇండియా, ప్రథమ్ , ఐఐటీ కాన్పూర్ , ఇన్ఫోసిస్, ఐఐటీ మద్రాస్ కు చెందిన ప్రతినిధులు ఉన్నారు. కాగా, ఈ కమిటీకి కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.

### ఇతర అంశాలపైనా చర్చించనున్న కమిటీ

ఇదిలా ఉండగా, మరొక ప్రత్యేక సమావేశంలో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ఉపకులపతి, మైనారిటీ విద్యా సంస్థల జాతీయ కమిషన్ ఛైర్‌పర్సన్‌తోనూ కమిటీ చర్చలు జరపనుంది. రిజర్వేషన్ల అమలు, ఖాళీలు, జాతీయ విద్యా విధానం వంటి వివిధ అంశాలపై ఈ చర్చలు సాగనున్నాయి. ఈ కమిటీ తన 379వ నివేదికపైనా చర్చించనుంది. ఇందులో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు సంబంధించిన




365వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉన్నాయి. అంతేకాకుండా, 'జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి' పనితీరు సమీక్ష, బీజూ 2020 కింద చేపట్టిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలపై రూపొందించిన 368వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి తీసుకున్న చర్యలపై రూపొందించిన 380వ నివేదికను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది.

### మరో నిందితుడు అరెస్టు

మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో మరొకరిని అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో రేణుకై కెమిస్ట్రీ క్లాసెస్ ఫౌండర్ శివరాజ్ రఘునాథ్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ప్రశ్నపత్రం లీకేజీ, దానిని ఇతరులకు చేరవేసిన ముఠాలో శివరాజ్ సభ్యుడని దర్యాప్తులో భాగంగా అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో జరిపిన సోదాల్లో భాగంగా అతడి ఫోన్‌లో లీక్ అయిన ప్రశ్నపత్రం కనిపించడంతో అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపర్చగా 9 రోజుల కస్టడీ విధించింది. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన ఎగ్జామ్ ను చీూా రద్దు చేసింది. ఈ క్రమంలోనే నీట్ యూజీ రీ ఎగ్జామ్ ను జూన్ 21న నిర్వహిస్తామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ఈ వైద్య ప్రవేశ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుందని చెప్పారు. దాదాపు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు నమోదు చేసుకున్నారు.

# వార్ థీమ్‌తో ట్రంప్ ఫోటోలు.. ఏఐ పిక్స్‌తో నిండిన ట్రుత్ సోషల్

మొదటి పేజి తరువాయి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రుత్ సోషల్ అకౌంట్‌లో రకరకాల పోస్టులతో కేక పుట్టిస్తున్నారు. ఆయన పోస్టులను గమనిస్తుంటే, మళ్లీ పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటాయన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఏఐ ఆధారిత పిక్స్‌ను ట్రంప్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో గత కొన్ని గంటల్లో పోస్టు చేశారు. ఇరాన్‌పై వార్‌ను మళ్లీ మొదలుపెట్టే ఉద్దేశం ఉన్న రీతిలో ఆ పిక్స్ ఉన్నాయి. కృత్రిమ మేధతో రూపొందించిన కొన్ని ఫోటోలకు క్యాప్షన్స్ ఉన్నాయి. మరికొన్ని పిక్స్‌కు క్యాప్షన్ లేదు. ఇరానీ బోట్లపై మిస్సైల్ దాడులు చేస్తున్నట్లు ఏఐ ఆధారిత ఇమేజ్‌లను ట్రంప్ పోస్టు చేశారు. అంతరిక్షంలో యుద్ధం జరుగుతున్నట్లు.. ఇక ఇరాన్ భూభాగంపై అమెరికా జెండా ఉన్నట్లుగా ఓ ఫోటోను ఆయన రిలీజ్ చేశారు. కొన్ని గంటల వ్యవధిలోనే ట్రంప్ సుమారు 20 ఫోటోలను పోస్టు చేశారు. అయితే ఆ ఫోటోలన్నీ ఇరాన్‌ను టార్గెట్ చేసినట్లుగా ఉన్నాయి. దీంతో మళ్లీ ఎక్కడ ఇరాన్‌పై వార్ మొదలవుతుందో అన్న ఆందోళన నెలకొన్నది. ఇరానీ యుద్ధ విమానాలను టార్గెట్ చేసే అమెరికా యుద్ధ నౌక వీడియోను కూడా ఆయన రిలీజ్ చేశారు. ఓ టేబుల్ ముందు కూర్చున్న ట్రంప్.. కంప్యూటర్ టైప్ చేస్తున్నట్లుగా ఉన్నారు. బా బా బా.. అంటూ ఫైర్ బాంబ్ అని ఆ క్లిప్‌లో అన్నారు. మరో ఇమేజ్‌లో అమెరికా డ్రోన్.. ఇరానీ ఫాస్ట్ బోట్లను పేల్చినట్లుగా ఉంది. బై బై ఫాస్ట్ బోట్స్ అని రాశారు . స్పేస్ ఫోర్స్ అన్న టైటిల్‌తో కొన్ని ఫోటోలను పోస్టు చేశారు. ఓ ఫోటోలో ఆయన చుట్టూ శాటిలైట్లు మోహరించి ఉన్నాయి. అంతరిక్ష కక్ష్యలో నుంచి మిస్సైల్స్ దాడి చేస్తాయి. మరో ఇమేజ్‌లో ఆయన కిల్ బటన్ నొక్కుతున్నట్లుగా ఉంది. ట్రంప్ స్క్రీన్ వెనుక రకరకాల క్షిపణులు ఉన్నాయి. న్యూక్లియర్ బ్లాస్ట్ జరిగినట్లు ఓ పిక్‌లో ఉన్నది. అయితే శాంతి ఒప్పందం కుదుర్చుకునే నేపథ్యంలో ఇరాన్ త్వరగా చర్యలు చేపట్టాలని ట్రంప్ తాజాగా వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ మధ్య



కాల్పుల విరమణ ఉన్నది. మరో వైపు 14 పాయింట్ల శాంతి ప్రణాళికను అమెరికాకు ఇరాన్ చేరవేసినట్లు తెలుస్తోంది. పాకిస్థానీ మధ్యవర్తుల ద్వారా ఆ 14 పాయింట్ ప్లాన్ అమెరికాకు ఇరాన్ అందజేసినట్లు తెలుస్తోంది. ఇక ట్రంప్ తన జాతీయ భద్రతా అడ్వైజర్లతో సిచ్యుయేషన్ రూమ్ భేటీ నిర్వహించనున్నారు.

# ఎన్నికల టీమ్‌కు కసరత్తు!?

మొదటి పేజి తరువాయి

మంత్రిమండలిలో రెండు బె ర్తుల భర్తీ పూర్తికాకుండానే సగం పదవీకాలం ముగిసిం. కనీసం మిగిలిన రెండున్నర ఏళ్ల వ్యవధిలో అయినా పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని అధిష్టానం భావిస్తోన్నట్టు తెలిసిం. ప్రస్తుత మంత్రిమండలిలో ప్రాతినిధ్యం లేని జిల్లాలకు, సామాజిక వర్గాలకు ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు కేటాయించి వచ్చే ఎన్నికలలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చే టీమ్‌ను ఏర్పాటు చేయాలన్నది అధిష్టాన పెద్దలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తోన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగే ఈ రెండున్నర ఏళ్ల వ్యవధిలో ప్రస్తుత మంత్రుల పనితీరు, వ్యవహారశైలి, తరచూ వివాదాలు, ఆరోపణలు తదితర కోణాల నేపథ్యంలో ఒకరిద్దరికి ఉద్వాసన పలికి కొత్తవారిని మంత్రిపదవులు కట్టబెట్టే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నిక లను సీరియస్‌గా తీసుకోకుండా నిర్లక్షంగా వ్యవహరించిన ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెంన ఇద్దరు మంత్రులపై అధిష్టానం సీరియస్‌గా ఉందని కూడా ఈ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరూ తరచు వివాదాలలో చిక్కుకోవడం వల్ల ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారని, వారి పట్ల అధిష్టానం కూడా తీవ్ర అసహనంతో ఉన్నట్టు ఈ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వారిద్దరిని మంత్రిమండలిని నుంచి తప్పించి వారి సామాజిక వర్గాలకు చెందిన వారికే తిరిగి మంత్రి పదవులు కట్టబెడితే ఎలాంటి సమస్య ఉండదనే కోణంలో అధిష్టానం యోచిస్తోన్నట్టు తెలిసిం. ఇలా ఉండగా ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు ప్రస్తుత మంత్రిమండలిలో ప్రాతినిధ్యం లేదు. అలాగే ఎస్టీలలో లంబాడి సామాజిక వర్గానికి కూడా మంత్రి పదవి దక్కలేదు. ఉమ్మడి ఆలాబాద్ జిల్లా నుంచి మంత్రి పదవి ఆశించిన ప్రేమ్‌సాగర్‌రావు తనకు ఇచ్చిన సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని తిరస్కరించారు. ఖాళీగా ఉన్న రెండు మంత్రిపదవులకు పై సమీకరణలను పరిగణనలోకి తీసుకొని భర్తీ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రాతినిధ్యం లభించని నిజామాబాద్ జిల్లా నుంచి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్,



మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి, లంబాడి సామాజిక వర్గం నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఇలా ఉండగా పనితీరు బాగాలేని మంత్రులను తప్పించి కొత్తవారికి అవకాశం ఇచ్చే పక్షంలో వేములవాడ ఎమ్మెల్యే ఆ శ్రీనివాస్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్లు పరిశీలనకు వచ్చే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణ, పునర్ వ్యవస్థీకరణ కారణంగా ప్రస్తుత మంత్రుల శాఖలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉండటంతో కీలకమైన శాఖల కోసం కొందరు మంత్రులు ఇప్పటికే అధిష్టాన పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు కూడా సమాచారం. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీ , మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ పరిషత్ ఎన్నికలకు, రాష్ట్ర అవతరణకు ముందు వెనుకాల జరగడం మాత్రం ఖాయమని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆ దిశగా అధిష్టాన పెద్దలు రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు కూడా చెబుతున్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగం సహించం



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 18 :** మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశంలోని ప్రతి గ్రామము ప్రతి చిట్ట చివరి వ్యక్తి వరకు దేశంలోని ఆర్థిక ఫలాలను అందజేసి గ్రామాలు సస్యశ్యామలం గా ఉండేందుకు గాను ఎప్పటికప్పుడు ఆర్థిక సంఘాల ద్వారా నిధులను పంచాయతీలకు నేరుగా అందజేస్తూ ఈసారి కూడా 15 వ ఆర్థిక సంఘం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేయమంటే గ్రామ అభివృద్ధి ఉపయోగపడాల్సినటువంటి నిధులు కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం వ్యక్తి పూజ కోసం తమ సొంత ఖాతాలకు మళ్లించుకోవడం డబ్బులు పక్క దారి పట్టించడం అనే విషయం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఇదే తరహాగా ఉండడం ఈ వార్తలు వినిపించడం అనేది చాలా దురదృష్టకరం ఇది కూటమి ప్రభుత్వాన్ని ముమ్మాటికి కించపరిచే విధంగా చెడ్డ పేరు తెచ్చే విధంగా చేయడమే గత కొద్ది రోజులుగా ఎర్రగొండపాలెం మండలంలోని గ్రామపంచాయతీలలో ఎంక్వయిరీలు జరుగుతున్నాయని దీనిపైన ప్రభుత్వ ఉన్నతాధికారులు నిస్పక్షపాతంగా విచారణ జరిపి అవినీతి అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఇదే ధరణి కొనసాగితే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కూటమి ప్రభుత్వం ఇటువంటి అక్రమార్కులైనటువంటి అధికారులకు ఉపేక్షించేది లేదని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇన్చార్జి తంగిరాల అశోక్ రెడ్డి ఉన్నతాధికారులను విన్నవించుకుంటున్నాం అని తెలియజేశారు. దీనికి కారకులైనటువంటి వారందరి పైన చర్యలు తీసుకొని పక్కదారి మళ్లించినటువంటి డబ్బుని తిరిగి పంచాయతీలకి అప్పజెప్పే విధంగా ఆ డబ్బు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులలో కూడా ఎర్రగొండపాలెం నియోజకవర్గం లో అత్యంత అవినీతి జరుగుతోందని ఈ విషయమై కూడా గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఈ విషయమై సరైన స్పందన లేకపోవడం విచారకరమని యధావిధిగా ఉపాధి హామీ పనులలో కూడా నియోజకవర్గంలో అత్యంత అవినీతి జరుగుతోందని దీనిపై త్వరలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల విజిలెన్స్ వారికి ఫిర్యాదు చేయబోతున్నామని ఉపాధి హామీ పనులపై కూడా త్వరలో ఎంక్వయిరీ వేయమని కోరుతామని బిజెపి పార్టీ అవినీతిపరులను ఎప్పుడు సహించబోదని తగిరాల అశోక్ రెడ్డి తెలియజేశారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన విచారించి, బాధితులకు సత్వర న్యాయం చేయాలి:

### ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.




ఒంగోలు, **ఆంధ్రజననాడు,మే 18 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంకు 88 ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., సోమవారం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం'కార్యక్రమం నిర్వహించారు. మీకోసం కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుదిక్కుల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంభందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, త్వరితగతిన విచారించి చర్యలు తీసుకోని, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఒంగోలు రూరల్ సిఐ శేషగిరి రావు, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు



## జిఎస్టీ వసూళ్లను త్వరితగతిన చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 18 :** ఆయా శాఖల పరిధిలో పెండింగ్ లేకుండా జిఎస్టీ వసూళ్లను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జీఎస్టీ వసూళ్లపై జిల్లా కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనులు, అరియర్స్ కి సంబంధించి రావాల్సిన జిఎస్టీ బకాయిలను త్వరగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీఎస్టీపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ ఇందుకూరి హేమ, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎల్డిఎం, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు, జిల్లా ఆడిట్ అధికారి, మైన్స్ ఎడి, తదితరులు పాల్గొన్నారు.



## గుత్తి మండలంలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ.




అనంతపురం బ్యూరో ,**ఆంధ్రజననాడు,మే 18 :** గుత్తి మండలంలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గుత్తి మండల డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డీవైఈఓ) కార్యాలయ ఇన్‌చార్జి మస్తాన్‌కు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా పీడీఎస్‌యూ గుత్తి మండల అధ్యక్షుడు ఎం. తన్వీర్, కార్యదర్శి టి. నవీన్ మాట్లాడుతూ అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కాకముందే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల వారీగా తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గుత్తి మండలంలోని అనేక ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేవని, అయినప్పటికీ సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టడం లేదని విమర్శించారు. ముఖ్యంగా మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రవి నాయక్ ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసి మౌలిక సదుపాయాలపై ఎప్పుడూ సమీక్ష నిర్వహించలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థల గుర్తింపు, లైసెన్సులను రద్దు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల నాయకులు అనిల్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి.

### ఎర్రగొండపాలెం మరియు పుల్లలచెరువు మండలాల బిజెపి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 18 :** బూత్ స్థాయి నుంచి బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి అనే లక్ష్యంతో మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మరియు పుల్లలచెరువు మండలాల బిజెపి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం ఎర్రగొండపాలెం మండలంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి మరియు కార్యకర్తలలో రాజకీయ నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ ప్రశిక్షణ మహా అభియాన్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ శ్రేణులకు మరియు సీనియర్ నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చాజిల్లా కార్యదర్శి బాల వెంకటరెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు నారు రామేశ్వర్ రెడ్డి,ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు వెన్న శ్రీనివాస్ రెడ్డి పుల్లలచెరువు మండల అధ్యక్షులు నక్క యోగేశ్వర్,ఎర్రగొండపాలెం కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పోసాని శ్రీరాములు మరియు గాలి రెడ్డి ,బ్రహ్మారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విచ్చలవిడిగా విక్రయాలు, నిషేధిత ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, కఠిన అమలు చర్యలు చేపట్టవలెనని జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమీషనర్ లకు వినతి.

అనంతపురం **ఆంధ్రజననాడు, ఏప్రిల్ 18 :** నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ విస్తరిస్తూ పర్యావరణం, ప్రజారోగ్యం, మూగజీవాలు, భూగర్భ జలాలు మరియు భవిష్యత్ తరాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న విషయం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2022 జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేసిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ నిబంధనలు ఉన్నప్పటికీ, అనంతపురం నగరంలో పలుచని ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, స్ట్రాలు, థర్మకోల్ వస్తువులు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు తదితర నిషేధిత వస్తువులు బహిరంగంగానే విక్రయించబడుతున్నాయి. నగరంలోని అనేక దుకాణాలలో ఎలాంటి భయం లేకుండా నిషేధిత ప్లాస్టిక్ నిల్వ, పంపిణీ, విక్రయాలు కొనసాగుతున్నాయి. కొన్నిసార్లు




తనిఖీలు నిర్వహించినప్పటికీ అవి నామమాత్రపు జరిమానాలకే పరిమితమవుతున్నాయనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సందర్భాల్లో కూడా పర్యావరణ హిత బ్యానర్లకు బదులుగా ప్లాస్టిక్ వినైల్ ఫ్లెక్సీల వినియోగం కొనసాగడం విచారకరం. పలుచని ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలను మూసివేసి వర్షాకాలంలో నీటి నిల్వలకు




కారణమవుతున్నాయి. పశువులు ప్లాస్టిక్ కవర్లు తిని ప్రాణాపాయ స్థితికి చేరుతున్నాయి. వ్యవసాయ భూముల సారవంతత తగ్గిపోవడం, మైక్రోప్లాస్టిక్ ద్వారా ఆహార గొలుసు కలుషితం కావడం, గాలి కాలుష్యం పెరగడం వంటి సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో ఉపయోగించే కొన్ని రసాయనాల ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అందువల్ల జిల్లా పరిపాలన తక్షణమే క్రింది చర్యలు చేపట్టవలసిందిగా వినమ్రంగా కోరుచున్నాము:**

1. అనంతపురం నగరంలోని ప్లాస్టిక్ హోల్‌సేల్, రిటైల్ దుకాణాలపై ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలి. 2. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. 3. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. 4. ప్లాస్టిక్ ఫ్లెక్సీల స్థానంలో వస్త్ర, పేపర్ మరియు పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలి. 5. మున్సిపల్ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. 6. పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు మరియు వ్యాపార సముదాయాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. 7. వస్త్ర సంచులు, జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. 8. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ లేదా విజిలెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రకృతి పరిరక్షణ, ప్రజారోగ్య రక్షణ మరియు భావితరాల భద్రత దృష్ట్యా ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా మనవి.

ధన్యవాదములతో,
భవదీయుడు.,
సాకే శ్రీహరి మూర్తి
పర్యావరణ హక్కుల ఉద్యమకారులు

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై వైఎస్సార్సీపీ నిరసన జ్వాలలు..




ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 18 :** పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ గారు నేతృత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ప్రజలపై భారంగా మారిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజల రక్తాన్ని పిండుతున్నారు. ఈ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఘనంగా ఆలమూరు శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు




అనంతపురం.**ఆంధ్రజననాడు,మే 18 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆలమూరు శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా వైకాపా కార్యాలయంలో సోమవారం ఘనంగా




నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి పూల మాలలు వేసి సత్కరించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బెగ్.పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి.జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లెల వేణుగోపాల్.రవితేజ.దేవాంగం రామయ్య.అనిల్ కుమార్ గౌడ్. సాదిక్.రాజారత్నం. సాకం నారాయణ రెడ్డి.విష్ణు వర్ధన్ రెడ్డి.అశోక్ కుమార్.దౌలా.రహీం.వై.వి. శ్రీనివాసరెడ్డి.తదితరులు పాల్గొన్నారు.


## గుత్తి మండలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం.



అనంతపురం బ్యూరో**ఆంధ్రజననాడు,మే 18 :** అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 7 గంటల సమయానికి ముందు గుత్తి మండలం బసినేపల్లి గ్రామం దాటి పత్తికొండ రోడ్డు నుండి మైనాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న కొండేటి మల్లిఖార్జునకు చెందిన పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోని కంపచెట్లలో ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతుడు సుమారు 30 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిగా పోలీస్ లు గుర్తించారు. అతడు సుమారు 5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగుతో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎడమ కంటి క్రింద నల్లటి మచ్చ మాదిరి గుర్తు ఉండటం మూడు ఇంచుల పొడవు గల నలుపు/తెలుపు రంగు వెంట్రుకలు, సైడ్ కటింగ్ చేయబడి ఉండటం,ఆరెంజ్ రంగు పై నలుపు చుక్కల డిజైన్ గల హాఫ్ షర్ట్ బూడిద రంగు లోయర్ ప్యాంటు ఆకుపచ్చ రంగు షార్ట్ నిక్కర్ మృతుడి వద్ద ఎలాంటి ఆభరణాలు లేవని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై గుత్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే గుత్తి పోలీస్ స్టేషన్ సీఐ 9346010582 లేదా ఎస్సై 9346917082 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## శ్రీ స్వరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమం





అనంతపురం, **ఆంధ్రజననాడు, ఏప్రిల్ 18 :** శ్రీ స్వరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్పందన అనాథ ఆశ్రమం నందు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఆశ్రమంలో ఉన్న అనాథలు, వృద్ధులు, దివ్యాంగులతో కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది సమాజ సేవలో భాగంగా ముందుకు వచ్చి ఆశ్రమానికి సహాయ సహకారాలు అందించిన శ్రీ స్వరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి స్పందన కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు హాస్పిటల్ అభివృద్ధి చెంది మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని స్పందన అనాథ ఆశ్రమం వారు తెలిపారు

## గ్రామకంఠం భూముల రిజిస్ట్రేషన్లకు సై

### ఇంటి, ఖాళీ స్థల పన్ను రశీదుల ఆధారంగా రిజిస్ట్రేషన్

### లింకు డాక్యుమెంట్లు తప్పనిసరి కాదు

### మార్గదర్శకాలు జారీ చేసిన రెవెన్యూశాఖ

అమరావతి: గ్రామకంఠం భూముల రిజిస్ట్రేషన్లకు చిక్కుముడులు తొలగిపోయాయి. వెబ్‌లాండ్ రికార్డుల్లో ఒక సర్వేనంబరు గ్రామకంఠంగా నమోదైతే.. అది నిషేధిత జాబితాలో ఉన్నా, లేకున్నా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇంటిపన్ను, ఖాళీస్థల పన్ను రశీదుల ఆధారంగా వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని రిజిస్ట్రేషన్‌శాఖకు ఆదేశాలిచ్చింది. గ్రామకంఠం భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి సీఎస్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ సోమవారం మార్గదర్శకాలు జారీ చేశారు. వెబ్‌లాండ్ రికార్డుల్లో గ్రామకంఠం అని నమోదైన సర్వే నంబర్లకు మాత్రమే ఇవి వర్తిస్తాయని అందులో పేర్కొన్నారు.

## కుప్పకూలుతున్న బిట్‌కాయిన్ ధర! తలలు పట్టుకుంటున్న క్రిప్టో ఇన్వెస్టర్లు.. రానున్న రోజుల్లో..



బిట్‌కాయిన్ ధర 69,000 డాలర్లకు పడిపోగా, ఆర్థిక నిపుణులు ఇది 38,000 డాలర్లకు చేరవచ్చని హెచ్చరించారు. స్టిఫెల్ సంస్థ కూడా ఈ క్షీణతపై ఆందోళన వ్యక్తం చేసింది. చారిత్రక క్రాష్‌లను ఉదాహరిస్తూ, నాస్‌డాక్‌తో మారుతున్న సంబంధాన్ని విశ్లేషకులు గుర్తించారు. ఈ పతనం ఎక్కడ ఆగుతుందో అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ ధర గురువారం 69,000 డాలర్లకి పడిపోయింది. ఈ క్షీణత మరింత తీవ్రమవుతుందని, బిట్‌కాయిన్ 38,000 డాలర్లకి కూడా పడిపోవచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. బిట్‌కాయిన్ చుట్టూ ఉన్న సెంటిమెంట్ మరింత ప్రతికూలంగా మారుతోంది. ప్రస్తుత అమ్మకాలు ఎక్కడ ముగుస్తాయో నిపుణులు గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతలో ప్రఖ్యాత అమెరికన్ ఆర్థిక సేవల సంస్థ స్టిఫెల్, బిట్‌కాయిన్ మరింత క్షీణించే అవకాశం ఉందని హెచ్చరించింది. బారీ బి బన్నిస్టర్ నేతృత్వంలోని బృందం క్లయింట్‌లకు ఇచ్చిన నోట్‌లో బిట్‌కాయిన్ ఇప్పటికే గరిష్ట స్థాయి నుండి 41 శాతం తగ్గింది. చారిత్రక ధోరణుల ఆధారంగా తదుపరి కనిష్ట స్థాయి దాదాపు 38,000 డాలర్లు కావచ్చునని చెప్పారు. విశ్లేషకులు గతంలో జరిగిన బిట్‌కాయిన్ క్రాష్‌లను కూడా ఉదహరించారు. బిట్‌కాయిన్ 2011లో 93 శాతం, 2015లో 84 శాతం, 2018లో 83 శాతం, 2022లో దాదాపు 76 శాతం పడిపోయింది. ఈ గణాంకాలను కలిపితే ప్రస్తుత క్షీణత తదుపరి దశ దాదాపు 38,000 డాలర్లుగా కనిపిస్తోందని అంటున్నారు అక్టోబర్‌లో 126,000 డాలర్లకు చేరుకున్న తర్వాత, బిట్‌కాయిన్ ఇప్పుడు బాగా పడిపోయింది. గురువారం ఇది 69,333 డాలర్లకు పడిపోయింది, ఇది నవంబర్ 2024 తర్వాత దాని కనిష్ట స్థాయి. బిట్‌కాయిన్ మారుతున్న ప్రవర్తనను వివరించడానికి స్టిఫెల్ బృందం “ది క్యూరియస్ కేస్ ఆఫ్ బెంజమిన్ బటన్” చిత్రాన్ని ఉదహరించింది. గతంలో డాలర్ బలహీనపడినప్పుడు బిట్‌కాయిన్ బలపడేది, కానీ ఇప్పుడు ఈ పద్ధతి మారిపోయింది. బిట్‌కాయిన్ ఇప్పుడు నాస్‌డాక్ 100, గ్రోత్ స్టాక్‌లతో మరింత దగ్గరి సంబంధం కలిగి ఉంది. ఫెడ్ దుష్ట వైఖరిని చూపినప్పుడు బిట్‌కాయిన్ పెరుగుతుంది, అది బిగించే వైఖరిని సూచించినప్పుడు పడిపోతుంది. టెక్ కంపెనీలకు రుణ వ్యయాలు పెరగడం, స్టాక్ మార్కెట్‌లో ఒత్తిడి బిట్‌కాయిన్ ధరలను మరింత తగ్గించవచ్చని విశ్లేషకులు అంటున్నారు.

## రైల్వే ప్రయాణికులకు పండగలాంటి వార్త.. హోలీ కోసం భారీగా స్పెషల్ ట్రైన్స్!



హోలీ పండుగ రద్దీని తగ్గించేందుకు భారతీయ రైల్వేలు, దక్షిణ మధ్య రైల్వే భారీ ఏర్పాట్లు చేశాయి. రికార్డు స్థాయిలో 160 హోలీ స్పెషల్ రైళ్లను నడపనుండగా, దేశవ్యాప్తంగా మొత్తం 1,410కి పైగా ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. మార్చిలో షెడ్యూల్ చేశారు. ఇండియాలో అతి పెద్ద పండగల్లో హోలీ కూడా ఒకటి. ఈ పండగకు చాలా మంది నగరాల నుంచి తమ స్వగ్రామాలకు వెళుతారు. దాంతో రైళ్లల్లో రద్దీ తీవ్రంగా ఉంటుంది. ఈ రద్దీని తట్టుకోవడానికి దక్షిణ మధ్య రైల్వే ఇప్పటి నుంచే పక్కా ప్లాన్‌ను రెడీ చేస్తోంది. రికార్డు స్థాయిలో 160 హోలీ స్పెషల్ రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రయాణాన్ని సులభతరం చేయడానికి భారతీయ రైల్వేలు దాని నెట్‌వర్క్ అంతటా 1,410 కి పైగా హోలీ స్పెషల్ రైళ్లను నడపాలని ప్లాన్ చేస్తోంది. ఈ ప్రత్యేక రైళ్లు మార్చిలో షెడ్యూల్ చేశారు. దక్షిణ మధ్య రైల్వే నుండి నడిచే ఈ ప్రత్యేక రైళ్లు విశాఖపట్నం, పాట్నా, రాజ్‌కోట్, సోలాపూర్, బిలాస్‌పూర్, దానాపూర్, రక్సౌల్, నహర్‌లగున్, హజ్రత్ నిజాముద్దీన్, షాలిమార్, హిసార్, లక్నో, సంత్రాగచి, మాల్డా టౌన్, చాప్రాతో పాటు అనేక ఇతర ముఖ్యమైన గమ్యస్థానాలను కవర్ చేస్తాయి. ఈ అన్ని గమ్యస్థానాల నుండి తిరుగు ప్రయాణాలను కూడా ప్లాన్ చేశారు, రెండు వైపులా ప్రయాణించే ప్రయాణీకులకు సమతుల్య కనెక్టివిటీ, సౌకర్యాన్ని అందిస్తారు. ఈ అదనపు సేవలు కాలానుగుణ డిమాండ్‌ను తీర్చడం ద్వారా రద్దీని గణనీయంగా తగ్గిస్తాయి, భారతదేశంలోని అనేక ప్రాంతాలకు ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తాయి, ప్రయాణాలను వేగంగా, మరింత సౌకర్యవంతంగా చేస్తాయి, మెరుగైన జనసమూహ నిర్వహణ, సురక్షితమైన ప్రయాణం, మొత్తం మీద మెరుగైన ప్రయాణీకుల అనుభవాన్ని అందిస్తాయి. ప్రధాన పండుగల సమయంలో ప్రయాణీకుల సౌలభ్యం, భద్రత, సమర్థవంతమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి దక్షిణ మధ్య రైల్వే ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుంది.

## తన కస్టమర్ల కోసం సూపర్ ఆఫర్లు తీసుకొచ్చిన ఎయిర్‌టెల్..! ఈ రీఛార్జ్‌లతో అన్‌లిమిటెడ్ బెనిఫిట్స్




ఎయిర్‌టెల్ తన యూజర్ల కోసం అపరిమిత 4+/5+ డేటాతో కూడిన కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను (రూ.399, రూ.449) ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ూమీలు అందిస్తాయి. అదనంగా, అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే, గూగుల్ వన్ వంటి ఉచిత ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్‌టెల్ తన యూజర్ల కోసం కొన్ని ప్రీపెయిడ్ ప్లాన్‌లతో పాటు అపరిమిత 4+ డేటాతో కూడిన ప్లాన్‌ను తీసుకొచ్చింది. ప్లాన్‌లు ఒకటే, కానీ డేటా ప్రయోజనాలను అన్‌లిమిటెడ్ చేసింది. ఈ అపరిమిత డేటా ప్రయోజనం 4+, 5+ యూజర్లకు అందుబాటులో ఉంది. ఈ ప్రయోజనాలు ఎయిర్‌టెల్ రూ. 399, రూ. 449 రీఛార్జ్ ప్లాన్‌లలో అందుబాటులో ఉన్నాయి. రెండు ప్లాన్‌లు భారతదేశం అంతటా అందుబాటులో ఉన్నాయి. టెలికామ్‌టాక్ నివేదిక ప్రకారం భారతీ ఎయిర్‌టెల్ రూ. 399 ప్రీపెయిడ్ ప్లాన్ ఇప్పుడు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 లు, అపరిమిత 4+, 5+ డేటాను అందిస్తుంది. 30 రోజుల చెల్లుబాటుతో వినియోగదారులకు 300 +దీతో సహా అపరిమిత 4+, 5+ డేటాను అందిస్తున్నారు.

**ఒక సంవత్సరం పాటు అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం**


**ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లేకి ఉచిత యాక్సెస్**

**ఉచిత హెలోట్యూన్‌లు**

**ఎయిర్‌టెల్ రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్**

భారతీ ఎయిర్‌టెల్ రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ 28 రోజుల సర్వీస్ వాలిడిటీని కలిగి ఉంది. అయితే, కొత్త ప్లాన్‌తో, వినియోగదారులు 300 +దీ చెల్లుబాటుతో 30 రోజుల పాటు అపరిమిత 4+, 5+ డేటాను పొందుతున్నారు. వారు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ూమీలను కూడా పొందుతున్నారు.

## అసలు బంగారం ధరలు పెంచడం, తగ్గించడం ఎవరు చేస్తారో తెలుసా?











ఈ మధ్య కాలంలో బంగారం వెండి ధరలు విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. అయితే చాలా మంది ధరల పెరుగుదల, తగ్గుదలను మాత్రమే చూస్తారు. కానీ అసలు బంగారం, వెండి ధరలను ఎవరు పెంచుతారు? దీని వెనుక ఎవరు ఉంటారో చాలా మందికి తెలియదు, కాగా, ఇప్పుడు మనం దాని గురించే వివరంగా తెలుసుకుందాం.

మహిళలు ఎక్కువగా ఇష్టపడే దాంట్లో బంగారం ముందుంటుంది. చాలా మంది బంగారం , వెండి కొనుగోలు చేయడానికి ఎక్కువ ఇంట్రస్ట్ చూపిస్తుంటారు. ముఖ్యంగా, ఏ చిన్న శుభకార్యం జరిగినా సరే బంగారం కొనుగోలు చేయడానికే ఎక్కువ ఇంట్రస్ట్ చూపిస్తారు. అయితే గతంలో బంగారం ధరలు స్థిరంగా కొనసాగేవి, కానీ ఈ మధ్య బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

**1 / 5**

మరి ఈ బంగారం ధరలను పెంచడం, తగ్గించడం ఎవరు చేస్తారో ఇప్పుడు చూద్దాం. చాలా మంది బంగారం ధరలను సెంట్రల్ గవర్నమెంట్ నిర్ణయిస్తుంది, మోదీ పెంచుతారని, రిజర్వ్ బ్యాంకు బంగారం , వెండి ధరలను నిర్ణయిస్తుంది అనుకుంటారు.

**2 / 5**

కానీ బంగారం వెండి ధరలను సెంట్రల్ గవర్నమెంట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించదు. బంగారం, వెండి ధరల నిర్ణయించడంల కేవలం ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోషియేషన్ కీలక పాత్ర పోషిస్తుందంట. వీరే ప్రతి రోజు ధరలను పెంచడం తగ్గించడం చేస్తుంటారు.

**3 / 5**

ఐబీజేఏ అనే సంస్థ దేశంలోనే అతి పెద్ద బంగారం డీలర్స్ నుంచి కొనుగోలు, అమ్మకాలు జరుపుతుంది. వాటి అమ్మకం కోట్‌లను సేకరించి, వాటి సగటు ఆధారంగా బెంచ్ మార్క్ రేటును నిర్ణయిస్తుందంట. అలా బంగారం, వెండి ధరల్లో మార్పులు కనిపిస్తుంటాయి.

**4 / 5**

ముఖ్యంగా బంగారం, వెండి ధరల నిర్ణియించడంలో స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు కూడా ఉంటాయంట. అంతే కాకుండా , వీటికి ఓ పెద్ద ఫార్ములనే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. మనం బంగారం ఎక్కువగా విదేశాల నుంచి కొనుగోలు చేస్తాం కాబట్టి, వాటి బులియన్ మార్కెట్ అసోసియేషన్ బట్టి, అమెరికా డాలర్ విలువలను బట్టి ధరలు నిర్ణయిస్తారు. ముఖ్యంగా లండన్ లేదా న్యూయర్ మార్కెట్‌లో ఔన్స్ సుమారు 31 గ్రాముల బంగారం రేటు ఎంత ఉందో చూస్తారంట. రూపాయి విలువ డాలర్స్ తో పోలిచ్చినప్పుడు

## బంగారం జం బ్యాంక్ ఎఫ్‌డి: మీ డబ్బును డబుల్ చేసే సత్తా దేనికి ఉంది?




డబ్బును పొదుపు చేయడంలో మన తల్లిదండ్రుల కాలం నుండి నేటి యువత వరకు ఉన్న ప్రధానమైన ఆలోచనలు రెండే.. ఒకటి బంగారం కొనడం, రెండోది బ్యాంకులో ఎఫ్‌డి (ఖీణ) చేయడం. గతంలో గుడ్డిగా బ్యాంకుల్లో లేదా పోస్ట్ ఆఫీసుల్లో డబ్బులు దాచుకునేవారు. కానీ, ప్రస్తుత మారుతున్న కాలంలో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్ల హడావిడి పెరిగినా, ఇప్పటికీ సేఫ్ అనిపించేది బంగారం మరియు ఎఫ్‌డిలే. అయితే, మీ డబ్బు త్వరగా రెట్టింపు కావాలంటే ఈ రెండింటిలో ఏది ఉత్తమమో తెలుసుకోవడం చాలా అవసరం. బంగారాన్ని ప్రపంచవ్యాప్తంగా సురక్షిత స్వర్గధామంగా పరిగణిస్తారు. దేశాల మధ్య యుద్ధాలు వచ్చినా, కరెన్సీ విలువ పడిపోయినా బంగారం విలువ మాత్రం రాకెట్‌లా దూసుకుపోతుంది. మరోవైపు, బ్యాంకు ఎఫ్‌డిలు మీకు ఒక స్థిరమైన రాబడికి గ్యారెంటీ ఇస్తాయి. కానీ, బ్యాంకు దివాలా తీస్తే మీ డిపాజిట్‌పై ప్రభుత్వం ఇచ్చే ఇన్సూరెన్స్ పరిమితి కేవలం 5 లక్షల రూపాయలే అన్న చేదు నిజాన్ని కూడా మర్చిపోకూడదు. ఈ రెండింటి మధ్య ఉన్న లాభనష్టాలు వ్యత్యాసాలను ఇప్పుడు వివరంగా విశ్లేషిద్దాం.

**బంగారం -- సురక్షితమైన ఆస్తి:**

ధరల పెరుగుదల: ద్రవ్యోల్బణం పెరిగే కొద్దీ బంగారం ధర కూడా పెరుగుతుంది. అంటే మీ డబ్బు విలువ తగ్గకుండా ఇది కాపాడుతుంది.

క్విడిటీ: అత్యవసర సమయంలో బంగారాన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా అమ్మి తక్షణమే నగదు పొందవచ్చు లేదా తాకట్టు పెట్టి రుణం తీసుకోవచ్చు.

దీర్ఘకాలిక లాభం: స్వల్పకాలంలో ధరలు హెచ్చుతగ్గులకు లోనైనా, దీర్ఘకాలంలో బంగారం ఎప్పుడూ నష్టాన్ని మిగల్చలేదు.

**బ్యాంక్ ఎఫ్‌డి -- స్థిరమైన రాబడి:**

స్థిరత్వం: మీరు ఎఫ్‌డి చేసిన రోజే మెచ్యూరిటీ తర్వాత మీకు ఎంత వడ్డీ వస్తుంది, ఎంత మొత్తం అందుతుందనే దానిపై పూర్తి స్పష్టత ఉంటుంది.

భద్రత: భారత ప్రభుత్వం డీఐసీజీసీ (ణ×జ+జ) కింద రూ. 5 లక్షల వరకు బీమా అందిస్తుంది. మీ డిపాజిట్ ఎంత ఉన్నా, బ్యాంకు సమస్యల్లో పడితే గరిష్ఠంగా 5 లక్షలు మాత్రమే సురక్షితంగా అందుతాయి. మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా మీ వడ్డీ మీకు జమ అవుతూ ఉంటుంది.

**ఏది ఎంచుకోవాలి?**

మీకు నెలవారీ స్థిర ఆదాయం కావాలి, ఎటువంటి రిస్క్ వద్దు అనుకుంటే బ్యాంక్ ఎఫ్‌డి సరైనది. అలా కాకుండా, దీర్ఘకాలికంగా ఆస్తి విలువ పెరగాలి, ద్రవ్యోల్బణాన్ని అధిగమించాలి అనుకుంటే బంగారం మేలైనది. ఆర్థిక నిపుణుల సలహా ప్రకారం.. మీ పెట్టుబడిని ఏదో ఒక దానికే పరిమితం చేయకుండా, కొంత ఎఫ్‌డిలో మరియు కొంత బంగారంలో ఉంచడం అత్యంత తెలివైన పని. ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. పెట్టుబడి పెట్టే ముందు మార్కెట్ నిబంధనలు, వడ్డీ రేట్లను సరిచూసుకోవడం శ్రేయస్కరం.

## రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు ఆపేస్తుందా? విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు



రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదని ప్రధాని మోదీ అంగీకరించారని డోనాల్డ్ ట్రంప్ చెప్పారనే అమెరికా వాదనలను భారత్ తోసిపుచ్చింది. 1.4 బిలియన్ల భారతీయులకు ఇంధన భద్రతను కల్పించడమే అత్యంత ప్రాధాన్యత అని భారత్ పదే పదే బహిరంగంగా ప్రకటించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదని ప్రధాని మోదీ అంగీకరించారని డోనాల్డ్ ట్రంప్ చెప్పారనే అమెరికా వాదనలను భారత్ తోసిపుచ్చింది. 1.4 బిలియన్ల భారతీయులకు ఇంధన భద్రతను కల్పించడమే అత్యంత ప్రాధాన్యత అని భారత్ పదే పదే బహిరంగంగా ప్రకటించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. మార్కెట్ పరిస్థితులు, మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల ఆధారంగా భారతదేశం తన ఇంధన కొనుగోళ్లను వైవిధ్యపరుస్తుందని ఆయన అన్నారు. “మన అవసరాలకు అనుగుణంగా ప్రపంచంలోని ఏ దేశం నుండైనా చమురు కొనుగోలు చేయవచ్చు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం ఉంటుంది. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని నిర్ణయాలు దేశప్రజలను దృష్టిలో ఉంచుకుని తీసుకోవడం జరుగుతుంది.” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారతదేశంతో ఇంధన సహకారం కొనసాగుతుందని రష్యా కూడా పేర్కొంది. “భారతదేశం వైఖరిలో ఎటువంటి మార్పు లేదు. మా వాణిజ్యం రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటుంది” అని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. వెనిజులా నుండి చమురు కొనుగోలుకు సంబంధించి, విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. వెనిజులా ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడి రంగాలలో దీర్ఘకాల భాగస్వామిగా ఉందని పేర్కొంది. “మేము 2019-20 వరకు వెనిజులా నుండి ఇంధనం, ముడి చమురును దిగుమతి చేసుకున్నాము, ఆ తర్వాత ఆపాల్సి వచ్చింది. అనంతరం 2023-24లో వెనిజులా నుండి చమురు కొనుగోలు చేయడం ప్రారంభించాము, కానీ ఆంక్షలు విధించిన తర్వాత ఆపాల్సి వచ్చింది” అని రణధీర్ జైస్వాల్ అన్నారు. “ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడి, సుంకాల తగ్గింపుకు అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులు ఇప్పుడు 18% తక్కువ సుంకంతో అమెరికాకు ఎగుమతి చేయబడతాయని ప్రధాని అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం మన ఎగుమతులను పెంచుతుంది. ఇది భారతదేశంలో శ్రమతో కూడిన పరిశ్రమలకు పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుంది. కొత్త ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మన ప్రజలకు వృద్ధి, శ్రేయస్సు సాధిస్తారు.” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇదిలావుంటే, ఇరాన్‌లో బందీలుగా ఉన్న 16 మంది భారతీయుల గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. “ఇరాన్‌లోని 16 మంది నావికులను కలవడానికి మాకు అనుమతి లభించింది. మా అధికారులు బందర్ అబ్బాస్‌లో వారిని కలిశారు. 16 మందిలో ఎనిమిది మంది విడుదలై స్వదేశానికి తిరిగి వస్తున్నారు. మిగిలిన ఎనిమిది మంది గురించి మేము ఇరాన్ అధికారులతో సంప్రదిస్తున్నాము. వారికి ఎలా సహాయం చేయవచ్చో చూస్తున్నాము.” అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## సావరిన్ గోల్డ్ బాండ్ ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్..! మార్కెట్‌ను చూసి భయపడొద్దు..




వీజశలో ట్రేడవుతున్న ూ+దీ బాండ్లు ఇటీవల 1-5.3 శాతం తగ్గుదల చూపాయి, ఇది స్వల్పకాలిక పెట్టుబడిదారులలో ఆందోళన కలిగించింది. అంతర్జాతీయ బంగారం ధరల హెచ్చుతగ్గులు, పరిమిత ద్రవ్యత ఈ క్షీణతకు కారణం. అయితే, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది తక్కువ ధరకు ూ+దీలను కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తుంది. 2029, 2031 మధ్య వీజశలో ట్రేడవుతున్న సావరిన్ గోల్డ్ బాండ్ (ూ+దీ) సిరీస్ ఇటీవల గణనీయమైన ఒత్తిడిని చూసింది. వివిధ సిరీస్‌లు 1 శాతం నుండి 5.30 శాతం వరకు తగ్గుదల చూశాయి. ఈ తగ్గుదల స్వల్పకాలిక పెట్టుబడిదారులలో కొంత ఆందోళనను కలిగించింది. అయితే పరిస్థితిని దీర్ఘకాలిక దృక్పథం నుండి భిన్నంగా చూడాలి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అంతర్జాతీయ స్థాయిలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు, వడ్డీ రేట్లకు సంబంధించి అనిశ్చితి, ద్వితీయ మార్కెట్లో పరిమిత ద్రవ్యత ఈ తగ్గుదలకు ప్రధాన కారణం. ూ+దీ బాండ్ల ప్రధాన ప్రయోజనం ఏమిటంటే పరిపక్వత సమయంలో బంగారం ధర, ప్రతి సంవత్సరం పొందే స్థిర వడ్డీకి లింక్ అయిన రాబడి, కానీ ద్వితీయ మార్కెట్‌లో ధరలలో అస్థిరత ఉంటుంది. ముఖ్యంగా 2029, 2031 మధ్య మెచ్యూరిటీ అవుతున్న సిరీస్‌లో, పరిపక్వతకు ఇంకా సమయం మిగిలి ఉన్నందున, స్వల్పకాలిక అమ్మకాలు ధరలపై ప్రభావం చూపుతున్నాయి. కొంతమంది పెట్టుబడిదారులు లాభాలను బుక్ చేసుకోవడానికి లేదా ఇతర పెట్టుబడి ఎంపికలకు మారడానికి అమ్ముతున్నారు, దీని కారణంగా పగటిపూట ధరలు తగ్గుతున్నాయి. ఈ పరిస్థితిలో ఈ తగ్గుదల దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు కూడా ఒక అవకాశంగా ఉంటుంది. ఒక పెట్టుబడిదారుడు బంగారంలో ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తే, డిస్కౌంట్‌తో లభించే ూ+దీ సిరీస్ భవిష్యత్తులో మంచి రాబడిని ఇస్తుంది. ప్రభుత్వం మెచ్యూరిటీ సమయంలో బంగారం మార్కెట్ ధరకు చెల్లిస్తుంది కాబట్టి, ప్రాథమిక ప్రయోజనం మారదు. అందువల్ల ప్రస్తుత అస్థిరత గురించి భయపడాల్సిన అవసరం లేదు, కానీ మీ ఆర్థిక అవసరాలు, పెట్టుబడి క్షితిజం, రిస్క్ టాలరెన్స్‌ను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవడం ముఖ్యం. ూ+దీ అనేది దీర్ఘకాలిక, సురక్షితమైన, పన్ను-ప్రయోజనకరమైన పెట్టుబడి ఎంపిక, స్వల్పకాలిక మార్కెట్ కదలికలను తెలివిగా గమనించడం తెలివైన విధానం.

# చికెన్ తింటున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు పాటించండి !



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు మన పెద్దలు. కానీ ఆరోగ్యం పట్ల ఎవరు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఈ మధ్యకాలంలో బయట ఫుడ్ విపరీతంగా తిని అనారోగ్యం పాలవుతున్నారు. ఇక మరికొంతమంది ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో తరచూ చికెన్ తినేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు వైద్యులు. మటన్ ధరలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎక్కువ శాతం జనాలు చికెన్ కొనుగోలు చేస్తారన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చికెన్ వండుకునేటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే, ఎలాంటి రోగాలు రావని చెబుతున్నారు వైద్యులు. చికెన్ షాప్ నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని వండేటప్పుడు, కచ్చితంగా ఒకసారి ఉప్పుతో కడగాలని సూచిస్తున్నారు. దానివల్ల చికెన్ పైన ఉన్న క్రిములు, ముఖ్యంగా బ్యాక్టీరియా చనిపోతుందట. అప్పుడు చికెన్ ఫ్రెష్ గా ఉంటుందని చెబుతున్నారు. అలా తినడం వల్ల స్కిన్ ఎలర్జీ, జుట్టు రాలడం, చుండ్రు సమస్యకు చెక్ పెట్టవచ్చుట. అలాగే స్కిన్ తో కాకుండా స్కిన్ లెస్ చికెన్ మాత్రమే తినాలని చెబుతున్నారు వైద్యులు. ఇక చికెన్ కనీసం 74 డిగ్రీల వరకు పూర్తిగా ఉడికేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువ వేడికి బ్యాక్టీరియా చనిపోతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే చికెన్ కడగకపోతే, ఎక్కువసేపు ఉడికిస్తే సరిపోతుందని కూడా వైద్యులు సూచనలు చేస్తున్నారు. మటన్ కంటే చికెన్ తొందరగా జీర్ణం అవుతుంది. కాబట్టి చికెన్ ఎలాంటి వయసు ఉన్న వారైనా చికెన్ తినవచ్చని స్పష్టం చేస్తున్నారు.

# పొరపాటున కూడా వీటిని ఫ్రిజ్‌లో పెట్టకండి.. నిపుణుల హెచ్చరిక!



ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరి ఇంట్లో రిఫ్రిజిరేటర్ ఉంటుంది. ఈ తరుణంలో చాలా మంది ఫ్రిజ్‌లో ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి కూరగాయలు, ఆకుకూరలు, పాలు, వండిన కర్రీలు, ఫ్రూట్స్ ఇలా వివిధ రకాల ఆహార పదార్థాలు ఫ్రిజ్‌లో పెడుతుంటారు. కానీ, కొన్నిరకాల ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు కొన్ని రకాల ఆహార పదార్థాలు ఫ్రీజ్ లో పెట్టడం వల్ల క్యాన్సర్ కారకాలు గా మారుతాయి. మరి కొన్ని విషతుల్యమవుతాయి. ఈ నేపథ్యంలో పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టకూడని ఆహారాలు.. డ్రై ఫ్రూట్స్, సుగంధ ద్రవ్యాలు, కాఫీ పౌడర్, నూనెలు, కుంకుమ పువ్వు, బ్రెడ్, క్యారెట్, అల్లం, ముల్లంగి, బంగాళాదుంపలు. ఒకవేళ తప్పకుండా ఫ్రిజ్‌లోనే పెట్టాలి అనుకుంటే గాజు జార్‌లో ఉంచడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచించారు. నోట్: పై సమాచారం ఇంటర్నెట్ నుండి సేకరించబడింది. కేవలం మీ అవగాహన కోసమే అందిస్తున్నాం. ఏమైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు. 'దిశ' దీనిని ధృవీకరించలేదు.

# డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.!



డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.! డయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం సవాలుగా ఉంటుంది. డయాబెటిస్‌ను నియంత్రించడానికి వివిధ ప్రయత్నాలు చేస్తారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటారు. కొంత మంది ఆయుర్వేద చికిత్సలను కూడా ఉపయోగిస్తున్నారు. డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. ఛానల్ ఫాలో అవ్వండి ఎలా పనిచేస్తుంది? జిమ్నెమా సిల్వెస్ట్రే అనే శాస్త్రీయ నామంతో పిలువబడే పొడపత్రి మొక్క అనేక రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలోని శక్తివంతమైన సహజ రసాయనాలు రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా బరువు తగ్గించడం, కొలెస్ట్రాల్ తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీనిని ఆయుర్వేదంలో 'గుర్మార్' చక్కెరను నాశనం చేసేది అని కూడా అంటారు. గుడ్మార్ ఎలా తీసుకోవాలి: నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భోజనం, రాత్రి భోజనం తిన్న అరగంట తర్వాత ఒక టీస్పూన్ గుడ్మార్ ఆకుల పొడిని నీటితో తీసుకోవడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్ శోషణను నియంత్రించవచ్చు. లేదా గుడ్మార్ ఆకులను నీటిలో మరిగించి ఉదయం, సాయంత్రం టీ లేదా కషాయంగా తీసుకోవచ్చు. లేదంటే, గుడ్మార్ పొడిని ప్రతిరోజూ భోజనం లేదా రాత్రి భోజనం తర్వాత మింగవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇందులోని సమాచారం ఆయుర్వేద నిపుణుల ఆధారంగా మీకు అందించడం జరుగుతుంది. కేవలం మీ అవగాహన కోసమే.. ఆంధ్రజ్యోతి దీనిని ధృవీకరించలేదు )

# డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.!



డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.! డయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం సవాలుగా ఉంటుంది.డయాబెటిస్‌ను నియంత్రించడానికి వివిధ ప్రయత్నాలు చేస్తారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటారు. కొంత మంది ఆయుర్వేద చికిత్సలను కూడా ఉపయోగిస్తున్నారు. డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. ఎలా పనిచేస్తుంది? జిమ్నెమా సిల్వెస్ట్రే అనే శాస్త్రీయ నామంతో పిలువబడే పొడపత్రి మొక్క అనేక రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలోని శక్తివంతమైన సహజ రసాయనాలు రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా బరువు తగ్గించడం,

# కలలో దెయ్యాలు తరుముతున్నాయా? నిజం తెలిస్తే షాక్ అవ్వాల్సిందే!!




అప్పుడప్పుడూ మనకు కలలు రావడం సహజం. చాలా వరకు ఇవి గాఢమైన నిద్రలో ఉన్నప్పుడు వస్తుంటాయి. కొన్నిసార్లు భయంకరమైన కలలు వస్తే, మరికొన్నిసార్లు మనసుకు హాయినిచ్చే కలలు వస్తుంటాయి. కాగ కొందరు ఆందోళనకరమైన కలలను అపశకునంగా భావిస్తుంటారు. మరికొందరు తెల్లవారు జామున వచ్చే కలలు నిజమవుతాయని నమ్ముతుంటారు. అయితే ఇవి కేవలం అపోహ లేదా మూఢనమ్మకంగా నిపుణులు పేర్కొంటున్నారు. కలలు నిజమవుతాయని నిరూపించగలిగే సైంటిఫిక్ ఆధారాలైతే ఇప్పటి వరకు లేవని చెబుతున్నారు. మనం ప్రశాంతంగా నిద్రిస్తున్న సమయంలో మెదడులోని రైట్ ఫ్రంటల్ లోబ్‌లో అనుభవాలు, జ్ఞాపకాల తాలూకు న్యూరో డీజనరేషన్ ప్రాసెస్ కొనసాగుతుంది. ఈ పరిస్థితివల్ల మనల్ని ఎక్కువగా ప్రభావితం చేసిన లేదా భావోద్వేగానికి గురిచేసిన సంఘటనలు, సమస్యలు, జ్ఞాపకాలు వంటివి రీ ప్రాసెస్ పొందుతుంటాయని, దీంతో అవి మెదడు భాగాన్ని ప్రేరేపిస్తూ కలల రూపంలో వ్యక్తం అవుతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. పీడకలలు లేదా భయానకమైన కలలు రావడానికి కూడా ఇదే కారణమని చెబుతున్నారు. అయితే వీటివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. కాకపోతే ఏదైనా మానసిక సమస్య ఉన్నప్పుడు ఆరోగ్యపరమైన రిస్క్ ఉంటుంది. కాబట్టి ట్రీట్మెంట్ తీసుకోవడం బెటర్. బాబోయ్.. దెయ్యాలు! మానసిక ఒత్తిడి, డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా బైపోలార్ డిజార్డర్ వంటి రుగ్మతల బారిన పడినప్పుడు భయానక లేదా పీడకలలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరో వెంటాడుతున్నట్లు, సూసైడ్ చేసుకున్నట్లు, దెయ్యాలు తరుముతున్నట్లు, ఆత్మీయులు చనిపోయినట్లు కూడా కలలు వస్తుంటాయి. ఇలాంటి భయానక లేదా బాధను కలిగించే వాటినే ప్రజలు పీడకలలుగా పేర్కొంటారు. ఇవి సాధారణంగా రాపిడ్ ఐ మూవ్‌మెంట్ అంటే నిద్ర దశలోనే సంభవిస్తాయి. మెదడు కార్యకలాపాలే కారణం గాఢ నిద్రలో ఉన్నప్పుడు మెదడులో సంభవించే పరిణామాలు అంటే.. రాపిడ్ ఐ మూవ్‌మెంట్ అనే పరిస్థితి కారణంగా నిద్రలో ఉన్నప్పటికీ మెలకువగా ఉన్నట్లే మెదడు కార్యకలాపాలు పెరుగుతాయి. భావోద్వేగాలు, జ్ఞాపకాలు, అనుభవాల ప్రాసెసింగ్ ఏకీకరణకు దారితీస్తాయి. ఈ పరిస్థితే పీడకలలు రూపంలో వ్యక్తం అవుతుంది. అలాగే అధికస్థాయి ఒత్తిడి, ఆందోళనలు కూడా పీడకలలు రావడానికి కారణం అవుతాయి. ఎందుకంటే మెదడు రాపిడ్ ఐ మూవ్‌మెంట్ నిద్రలో భావోద్వేగాలను ప్రాసెస్ చేసి విడుదల చేస్తుంది.

అలాగే మెమరీ కన్సాలిడేషన్ ప్రాసెస్ కూడా బాధాకరమైన అనుభవాలను, భావోద్వేగాలను ప్లే చేయడానికి దారితీస్తుంది. ఇవన్నీ కలల రూపంలో వ్యక్తం అవుతాయి. సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ అండ్ ఎసిటైల్కోలిన్ వంటి న్యూరో ట్రాన్స్‌మిటర్లలో అసమతుల్యత ఏర్పడినప్పుడు కూడా ఈ కెమికల్స్ మానసిక స్థితి, భావోద్వేగాలు, నిద్రను నియంత్రిస్తాయి. కాబట్టి పీడకలలు వస్తాయి. లరీజినల్ రింగ్ రోడ్డుకు టెండర్లు.. త్వరలో నోటిఫికేషన్! స్లీప్ డిజార్డర్స్ స్లీప్ అప్నియా, ఇన్‌సోమ్నియా రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి రుగ్మతలు పీడకలల ఫ్రీక్వెన్సీని పెంచుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే మత్తు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, యాంటీ డిప్రెసెంట్స్ వంటి కొన్ని మందులు వాడటం పీడకలలను ప్రేరేపిస్తాయి. గర్భధారణ సమయంలో హార్మోన్ల అసమతుల్యత, రుతుక్రమం లేదా రుతువిరతి సందర్భాలు కూడా మహిళల్లో పీడకలలకు కారణం అవుతాయి. నిద్రలేమి, నిరాశ, మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి పరిస్థితులు, కెఫిన్, నికోటిన్, టొబాకో వంటి పదార్థాలు అధికంగా తీసుకోవడం, అధిక మద్యపానం వంటివి కూడా పీడకలల ఫ్రీక్వెన్సీని పెంచే అవకాశం ఎక్కువ. పరిష్కారం ఏమిటి? పీడకలలు తరచుగా వస్తుంటే కొందరు మరింత ఆందోళనకు, భయానికి గురవుతుంటారు. ఈ పరిస్థితిని నివారించాలంటే ముందు కలలు నిజం అవుతాయనే అపోహలను, అపశకునం అనే మూఢ నమ్మకాలను తొలగించుకోవాలి. కలల వల్ల ఎలాంటి లాభం గానీ, నష్టం గానీ, ప్రమాదం గానీ ఉండదు. ఇది తెలుసుకుంటే పీడకలలు హానిచేస్తాయనే భయం నుంచి బయపటడతారు. అలాగే స్థిరమైన క్వాలిటీ స్లీప్ షెడ్యూల్స్ పాటించడం, నిద్రకు ముందు స్క్రీన్లకు దూరంగా ఉండటం, వ్యాయామాలు, యోగా, మెడిటేషన్, డీప్ బ్రీతింగ్ వంటి రిలాక్సేషన్ టెక్నిక్‌లను ప్రాక్టీస్ చేయడం వంటివి కూడా తరచుగా ఒత్తిడికి గురయ్యే వారిలో ప్రశాంతతను ప్రేరేపించడం ద్వారా పీడకలలను నివారిస్తాయి. ఇవి కాకుండా మీరు ప్రత్యేకించి అంతర్లీన సమస్యలు ఏమైనా ఎదుర్కొంటుంటే మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం అంటున్నారు శాస్త్రవేత్తలు.

# డయాలసిస్ చేయించుకుంటున్నారా? - ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా!

## - డయాలసిస్ పేషెంట్స్? తీసుకోవాల్సిన ఆహారాలు వివరిస్తున్న నిపుణులు!



కిడ్నీ జబ్బుతో బాధపడుతున్నప్పుడు ఏం తినాలన్నా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే. ప్రొటీన్ ఆహారాన్ని ఎక్కువగా తినకూడదని, నీళ్లు ఎక్కువగా తాగకూడదని, పొటాషియం లభించే వాటిని తక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. అయితే డయాలసిస్? చేయించుకోనేటప్పుడు ఈ ఆంక్షలు మారిపోతుంటాయి. కిడ్నీ జబ్బు ఉన్నప్పటికీ డయాలసిస్?లో మాత్రం ప్రొటీన్?ను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలో డయాలసిస్ చేయించుకుంటున్న వారు ఆహారం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! ప్రొటీన్ : డయాలసిస్ రోగులు ప్రొటీన్?ను సరైన మోతాదులో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరానికి బలం ఇవ్వటమే కాకుండా, డయాలసిస్ సమయంలో కోల్పోయిన ప్రొటీన్?ను భర్తీ చేస్తుందని తెలియజేస్తున్నారు. అయితే, ప్రొటీన్ మోతాదు తప్పనిసరిగా డాక్టర్లు సూచించినంత మాత్రమే తీసుకోవాలంటున్నారు. హీమోడయాలసిస్ చేయించుకుంటున్న వ్యక్తులు సాధారణంగా ఎక్కువ ప్రొటీన్ తినవలసి ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అకస్మాత్తుగా కళ్లు మసకబారుతున్నాయా? - బ్రెయిన్? స్ట్రోక్?కు అవకాశమంటున్న నిపుణులు! డయాలసిస్ పేషెంట్స్?లో ప్రొటీన్ ఎంత తీసుకోవాలనే విషయంలో అపోహ ఉంటుంది. సాధారణంగా కిడ్నీ సమస్య సివియర్ స్టేజ్?లో ఉన్నవారికి ప్రొటీన్? తక్కువగా తీసుకోవాలని చెబుతుంటాం. ఇలాంటి వారి కిడ్నీ 30 నుంచి 40 శాతం పనిచేస్తూ ఉంటుంది. కిడ్నీ డామేజ్ కాకుండా ఉండడం కోసం ప్రొటీన్ ఇంటేక్ అనేది రోజూ 0.8-1 గ్రామ్/కేజీ కంటే ఎక్కువగా తీసుకోవద్దని సూచిస్తాం. కానీ, డయాలసిస్ పేషెంట్స్?కి ప్రొటీన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. నాన్ వెజ్ తీసుకోవడం. ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఎగ్స్, పన్నీరు లాంటివి తీసుకోవాలి. డైలీ 1.2గ్రామ్/కేజీ తీసుకోవడం చాలా మంచిది - డా. జి. శ్రీధర్, నెఫ్రాలజిస్ట్ పొటాషియం, ఫాస్పరస్ : మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోతే శరీరంలో పొటాషియం, ఫాస్పరస్ పేరుకుపోతాయని అధ్యయనం పేర్కొంది. రక్తంలో అధిక ఫాస్పరస్? ఉంటే ఎముకలు బలహీనంగా, పెళుసుగా మారిపోయి విరిగిపోయే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక, పొటాషియం ఎక్కువైతే తీవ్రమైన గుండె సమస్యలను కలిగిస్తుందని చెబుతున్నారు. అందుకే పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, నారింజ, బంగాళాదుంపలు వంటివి పరిమితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఫాస్పరస్ అధికంగా ఉండే ఆహారాలు కూడా డయాలసిస్ రోగులకు ప్రమాదకరమే అంటున్నారు. అందుకే, వీటిని ఎంత పరిమితంగా తీసుకుంటే అంత మంచిదని చెబుతున్నారు. కిడ్నీ ఫంక్షన్ 10 శాతం కన్నా తక్కువగా ఉంటే చాలామందికి యూరిన్ రాదు. ఇలాంటివారు డయాలసిస్ చేయించుకుంటే, వారు 3 గ్రాముల కన్నా తక్కువగా ఉప్పు తీసుకోవాలి. అలాగే, అన్ని ద్రవ పదార్థాలూ కలిపి కూడా ఒక రోజులో 1 లీటర్ కంటే ఎక్కువగా నీరు తీసుకోకూడదు –డా. జి. శ్రీధర్, నెఫ్రాలజిస్ట్ ఉప్పు, నీరు : డయాలసిస్ రోగులు ఉప్పు తక్కువగా వాడటం కూడా అత్యంత అవసరమంటున్నారు నిపుణులు. ఉప్పు అధికంగా తీసుకుంటే శరీరంలో నీరు నిలిచిపోతుందని చెబుతున్నారు. ఫలితంగా, రక్తపోటు పెరుగుతుందని పేర్కొంటున్నారు. అందుకే, ఆహారాల్లో ఉప్పు తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా, నిల్వ పచ్చళ్లు, వేపుళ్లు, అప్పడాలు, ప్యాక్డ్ ఫుడ్స్?కు దూరంగా ఉండాలని తెలియజేస్తున్నారు. రోజూ తాగాల్సిన నీటి పరిమాణాన్ని కూడా వైద్యులు సూచించినట్లే తాగాలని పేర్కొంటున్నారు. నీరు ఎక్కువ తాగితే శరీరంలో ఫ్లూయిడ్స్ పెరిగిపోయి శ్వాస సమస్యలు రావచ్చని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో డయాలసిస్ పేషెంట్స్ తాజా కూరగాయలతో వండిన ఆహారాలు, అన్నం లాంటివి తింటే ఎంతో ఆరోగ్యకరమని సూచిస్తున్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న వారు కచ్చితంగా డాక్టర్ లేదా డైటీషియన్ సలహా లేకుండా ఏ ఆహారాన్ని తినకూడదని పేర్కొంటున్నారు. చిన్న చిన్న తప్పిదాలు కూడా వారిలో పెద్ద సమస్యలకు దారి తీస్తాయని తెలియజేస్తున్నారు. : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కుర్చీలోనే యోగా! - పది నిమిషాలు చాలంటున్న నిపుణులు!

## కుర్చీ యోగాతో అనేక ప్రయోజనాలు - తక్షణ ఉత్తేజంతోపాటు దీర్ఘకాలిక సమస్యలకూ చెక్!



గంటల కొద్దీ కుర్చీలోనే కూర్చోవడం, కాస్తంత కూడా శారీరక శ్రమ చేయకపోవడం వంటి అలవాట్లు దీర్ఘకాలం కొనసాగితే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వాళ్లు కనీసం కూర్చున్న కుర్చీలోనే కొన్ని ఆసనాలు వేయాలని సూచిస్తున్నారు. ఇవి తక్షణ ఉత్తేజంతోపాటు, పలురకాల దీర్ఘకాలిక సమస్యలకూ అడ్డుకట్ట వేస్తాయని చెబుతున్నారు. ఇందుకోసం పది రకాల ఆసనాలను సూచిస్తున్న నిపుణులు.. ఒక్కోదానికి ఒక్కో నిమిషం కేటాయించినా చాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు చూద్దాం! క్యాట్?- కౌ : రెండు చేతులూ మోకాళ్లపై పెట్టి నడుము సమాంతరంగా ఉంచి



తలని కొంచెం వంచాలి. శ్వాస తీసుకొనేటప్పుడు నడుము భాగం ముందుకు (ఆవు ఉన్నట్లుగా) వదిలేటప్పుడు వెనక్కి అనాలి(పిల్లిలా) ప్రయోజనం : నడుము నొప్పి రాకుండా ఇది సహాయపడుతుంది. ఉన్నవారికి తగ్గిస్తుంది. ఊర్ధ్వ హస్తాసనం రెండు చేతులు పైకి పెట్టి వెనక్కి వంచాలి. ప్రయోజనం : మెడనొప్పి నివారణకు పాద హస్తాసనం రెండు చేతులతో రెండు పాదాలను పట్టుకోవాలి. ప్రయోజనం పొట్ట తగ్గడానికి, తిన్నది అరుగుదలకు ఉపయోగకరం.డయాలసిస్ చేయించుకుంటున్నారా? - ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా! పార్శ్వ కోణాసనం ఎడమ కాలుమీద ఎడమ చేతిని పెట్టాలి. కుడి చేయిని పైకి పెట్టి ముందుకు వంగి కుడి కాలిను పక్కకి చాపాలి. ప్రయోజనం పొట్ట పక్క భాగంలో వచ్చే నొప్పులు తగ్గిస్తుంది. వెన్నునొప్పి, మెడనొప్పులను నివారిస్తుంది. నడుము చుట్టూ ఉన్న కొవ్వును సైతం కరిగిస్తుంది.రాజకపోతాసనం ఎడమ మోకాలిపై కుడి కాలు వేసుకొని కొంచెం ముందుకు వంగాలి. రెండు చేతులూ ముందుకు చాపి కుర్చోవాలి.ప్రయోజనం సయాటికా, మోకాలి నొప్పి నివారణకు ప్రయోజనం.గరుడాసనం రెండు కాళ్లు 'వి' ఆకారంలో చాపాలి. రెండు చేతులూ తలకు సమాంత రంగా లంబ కోణంలో పెట్టాలి.ప్రయోజనం కీళ్లనొప్పులు తగ్గిస్తుంది. వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా వీటిని చేయవచ్చు. ఎక్కువ సేపు కార్యాలయాల్లో కూర్చొని పనిచేసే ఉద్యోగులకు మేలు. ఈ పది ఆసనాలు ఒక్కోదానికి ఒక్కో నిమిషం చొప్పున కేటాయిస్తే రోజంతా ఉల్లాసంగా ఉంటారు. ఇవి చేసే సమయంలో శ్వాసపై దృష్టిసారించాలి. వీటిని చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడవచ్చు-కె. కృష్ణవేణి, యోగా గురువు, ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, అనంతపురం వక్రాసనం రెండు కాళ్లు సమాంతరంగా ఉంచి మెడ, నడుము పక్కకు తిప్పాలి. ప్రయోజనం నడుము, వెన్ను, మెడ నొప్పులు రాకుండా ఉంటాయి. వక్రాసనం వక్రాసనం వీరభద్రాసనం ఎడమ చేతిని ఎడమ కాలిపై ఉంచాలి. కుడి చేయిని పైకి చాచి, నడుము నిటారుగానే ఉంచి కుడి కాలు పక్కకి చాపాలి. రెండు చేతులు సమాంతరంగా చాచి. కుడి కాలు పక్కకి చాపాలి. కుడిచేతితో కుడికాలు భాగాన్ని తాకాలి. ఎడమ చేయి పైకి ఉంచాలి. ప్రయోజనం ఇది శరీరంలోని అన్ని భాగాలను ఉత్తేజ పరుస్తుంది. బద్ధకాన్ని దూరం చేస్తుంది. శవాసనం కుర్చీలో కూర్చొని చేతులు రెండూ మోకాళ్లపై పెట్టి గాలి పీల్చుకుని, వదలాలి. ఈ ప్రక్రియలో శ్వాసపై దృష్టిసారించాలి. ప్రయోజనం ఒత్తిడి తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. మెదడు శక్తిని పెంచుతుంది. తిర్యక్ తాడాసనం రెండు చేతులు పైకి చాపి లాక్ చేయాలి. కుడి, ఎడమ వైపు వంచాలి. ప్రయోజనం కండరాలు ఉత్తేజపడతాయి. నడుముపై ఉన్న కొవ్వును తగ్గించడానికి మేలు. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల మెడ, నడుము, వెన్నునొప్పి, పైల్స్, కళ్ల మంటలు, బద్ధకం, అలసట, అరుగుదల కాకపోవడం, ఒత్తిడి, సయాటికా, నీరసం వస్తాయంటున్నారు నిపుణులు. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఈ ఆసనాలకు సమయం కేటాయించడం మేలని సూచిస్తున్నారు ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల


# అందాల ఎంపీ ర్యాంప్ వాక్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్, ప్రస్తుత ఎంపీ కంగనా రనౌత్ చాలా కాలం తర్వాత ర్యాంప్ వాక్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఎంపీగా గెలిచిన తర్వాత కంగనా కనీసం సినిమాలను కూడా ఎక్కువ చేయడం లేదు. ఆమె సినిమాల సంఖ్య చాలా తక్కువ అయింది. అంతే కాకుండా ఆమె సినిమా కార్యక్రమాలకు హాజరు కావడం కూడా చాలా తగ్గింది. దాంతో ఆమె మెల్ల మెల్లగా ఇండస్ట్రీకి దూరం అవుతుందా అంటూ చాలామంది కామెంట్స్ చేశారు. ఈ సమయంలో ఆమె ఒక ఫ్యాషన్ షో లో పాల్గొనడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ కంగనా సొంతం అనే విషయం తెల్సిందే. ఆమె సాధారణంగానే చాలా అందంగా ఉంటుంది. అలాంటిది ఫ్యాషన్ షో లో ర్యాంప్ వాక్ చేస్తే ఖచ్చితంగా జనాలు చూపు తిప్పుకోలేరు అనడంలో సందేహం లేదు. అలాంటి ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కంగనా రనౌత్ ర్యాంప్ వాక్.. ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ రాబ్తా నిర్వహించిన ఫ్యాషన్ వీక్‌లో కంగనా రనౌత్ పాల్గొంది. పెళ్లి కూతురు తరహా మేకోవర్, ఔట్ ఫిట్ తో కంగనా సర్‌ప్రైజ్ చేసింది. విభిన్నమైన జ్యువెలరీ ధరించడం ద్వారా కంగనా అందరి దృష్టిని ఆకర్షించింది. ఫ్యాషన్ రంగంలో కంగనా తర్వాతే మరెవ్వరైనా అంటూ చాలా సార్లు నిరూపితం అయింది. ఇప్పుడు మరోసారి ఆమె తన సత్తా చాటింది అనడంలో సందేహం లేదు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా కంగనా ఇలాంటి ఫ్యాషన్ షో ల ద్వారా అభిమానుల ముందుకు రావడం ద్వారా అంతా హ్యాపీగా ఉన్నారు. ఇక ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కంగనా అందంకు అంతా ఫిదా అవుతున్నారు, కొందరు మాత్రం ఒక ఎంపీ అయ్యి ఉండి ఇలా ఫ్యాషన్ షో లో పాల్గొనడం ఎంత వరకు కరెక్ట్ అంటూ ప్రశ్నిస్తున్న వారు కూడా ఉన్నారు. అందమైన కంగనా ఫోటోలు వైరల్ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన కంగనా రనౌత్ సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ అనడంలో సందేహం లేదు. అలాంటి కంగనా రనౌత్ ఇలా సరికొత్త అలంకరణతో ఆకట్టుకుంటోంది. కంగనా రనౌత్ కి ఫైర్ బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఆమె ఎక్కువగా వివాదాలతోనే ఉంటుంది అంటారు. అలాంటి కంగనా ఈ మధ్య



కాలంలో సినిమాల గురించి ఎక్కువ మాట్లాడలేదు, అంతే కాకుండా ఆమె సినిమా ఇండస్ట్రీకి చెందిన ఎవరి గురించి విమర్శలు చేయలేదు. సినిమాల్లో కంగనా రీ ఎంట్రీ ఉంటుందా అని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వారు అందరికీ ఖచ్చితంగా తాను భవిష్యత్తులో మరిన్ని సినిమాలు చేస్తాను అన్నట్లుగా కంగనా సమాధానం చెప్పుకొచ్చింది. ఎంపీగా ఉన్నప్పటికీ తాను సినిమాలు చేసేందుకు రెడీగా ఉన్నాను అంటూ ఇటీవల ఒక చిట్ చాట్‌లో చెప్పిన విషయం తెల్సిందే. హాలీవుడ్ మూవీలో కంగనా లేడీ ఓరియంటెడ్ కథల విషయంలో ప్రస్తుతం కంగనా ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోతో రొమాంటిక్ సీన్స్ లేకుండా, హీరోల పక్కన హీరోయిన్ పాత్రలు కాకుండా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేయడం ద్వారా ఎంపీగా తన గౌరవంను కంగనా దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆమె వద్దకు ఫిల్మ్ మేకర్స్ ఉమెన్ సెంట్రిక్ కథలను తీసుకు వెళ్తున్నారట. ఈ మధ్య కాలంలో ఈమె ఒక హాలీవుడ్ సినిమాను చేసేందుకు ఒప్పుకుందనే వార్తలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక అనురాగ్ రుద్ర దర్శకత్వంలో ఒక సినిమాను ప్రారంభించేందుకు కంగనా రెడీ అవుతోంది. అది వచ్చే ఏడాదిలో ప్రారంభం అయ్యి, అదే ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ బాలీవుడ్ వర్గాల వారు అంటున్నారు.




# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - అత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరకెక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్- ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.



# రవితేజ 'మాస్ జాతర'.. సరైన మెలోడీ సాంగ్ ఆగయా..

టాలీవుడ్ మాస్ మహా రాజా రవి తేజ ఇప్పుడు మాస్ జాతర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ గా భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. అక్టోబర్ 31వ తేదీన రిలీజ్ అవ్వనుంది. దీంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఆడియన్స్ లో సాలిడ్ బజ్ క్రియేట్ అయింది. దీంతో సినీ ప్రియులు, రవితేజ ఫ్యాన్స్.. మంచి హోప్స్ పెట్టుకున్నారు. అయితే మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన రెండు సాంగ్స్ కూడా ప్రేక్షకులను మెప్పించాయి. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. భీమ్స్ సిసిరోలియో అందించిన మ్యూజిక్ కు ఫిదా అయ్యారు. సాంగ్స్ అదిరిపోయాయని అంతా కామెంట్లు పెట్టారు. తాజాగా మేకర్స్ మరో సాంగ్ ను రిలీజ్ చేశారు. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ నుంచి సరైన మెలోడీ హుడియో హుడియో ప్రోమోను సోమవారం ఉదయం విడుదల చేశారు. నా గుండె గాలిపటమల్లె ఎగరేసేవే అంటూ సాగుతున్న సాంగ్ ను దేవ్ రాయగా.. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. హేశం అబ్దుల్ వాహిద్ తో కలిసి ఆయన ఆలపించారు. రవితేజ - శ్రీలీలపై చిత్రీకరించిన ఈ సాంగ్ కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. చాలా బాగుందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. లిరిక్స్, కంపోజిషన్, వాయిస్ అన్నీ బాగున్నాయని చెబుతున్నారు. చార్ట్ బస్టర్ సాంగ్ అంటూ ట్రెండ్ చేస్తున్నారు. విజువల్స్ చాలా రిచ్ గా ఉన్నాయని అంటున్నారు. రవితేజ, శ్రీలీల లుక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. సినిమా కోసం వెయిటింగ్.. మంచి హిట్ అయ్యేలా ఉందని కూడా అంచనా వేస్తున్నారు. కాగా, పక్కా మాస్ కమర్షియల్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న ఆ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫోర్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. లక్ష్మణ్ బేరి, నితీష్ నిర్మల్ , రితు పి సూద్, కృష్ణ కుమార్, పాండు చిరుమామిళ్ల సహా పలువురు నటిస్తున్నారు. మరి సినిమా




# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ.. ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?

కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశి గర్ల్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని



కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.





# విద్యార్ధులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టి పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్ధులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్థుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదరైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్ధుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాథశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, <
Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR
Email : kumarmanaveen @gmail.com cell: 8919517176 D.NO. 20-6-83, ANJAIAH ROAD, OPP. SBI, LAWYER PET, ONGOLE, PRAKASAM, ANDHRA PRADESH - 523002